Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 173 పేజీలు - 08
శుక్రవారం, సెప్టెంబర్ 15, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## నెలరోజుల్లో
# ఏం జరిగింది.?

**- ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఎందుకు ఆమోదం తెలిపింది.?**



**హైదరాబాద్** : ఆర్టీసీ ఉద్యోగుల నెల రోజుల ఉత్కంఠకు తెర పడింది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన ఆర్టీసీ విలీనం బిల్లుకు ఎట్టకేలకు గవర్నర్ తమిళిసై గురువారం ఆమోద ముద్ర వేసింది. న్యాయశాఖ పరిశీలన తర్వాత బిల్లులోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అనంతరం బిల్లును ఆమోదిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసింది.

### నెల రోజులు పెండింగ్

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఇటీవల అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో ఇటీవల గవర్నర్ రెండు రోజుల క్రితం సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలు, విలీన ప్రక్రియకు సంబంధించి పలు సూచనలను గవర్నర్‌కు చేసినట్లు వారు తెలిపారు. బిల్లుపై తగిన సూచనలు తీసుకుని రెండ్రోజుల్లో ఆమోదం తెలుపనున్నట్లు గవర్నర్ చెప్పారని ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశం అనంతరం వెల్లడించారు. సరిగ్గా వారికి హామీ ఇచ్చిన విధంగానే రెండ్రోజులకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు.

### గవర్నర్‌తో నేతల సమావేశం

ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ హనుమంతు, ముదిరాజ్, నరేందర్, ఇతర నేతలు రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైని మంగళవారం కలిశారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన 33 సమస్యలతో గవర్నర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అశ్వత్థామరెడ్డి మీడియాతో మాట్లాడారు. కార్మికులకు 2 పీఆర్సీలు, 2012 పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలు రూ.750 కోట్లు, సీసీఎస్ కు రూ.1,050 కోట్లు, పీఎఫ్ ట్రస్ట్ కు రూ. 1,235 కోట్లు, ఎస్బీటీ రూ.140 కోట్లు, ఎస్ఆర్బీఎస్ రూ.500 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. వీటిపై విలీనానికి ముందే ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్ అయిన, వీఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగులకూ పీఆర్సీలు వర్తింప చేయాలన్నారు. కారుణ్య నియామకాల కోసం వెయిట్ చేస్తున్న 970 మందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. ఇంతకుముందు కారుణ్య నియామకాల కింద 160 మందిని తీసుకుని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించారని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

### ఇంతలోనే ఎంత మార్పు

దాదాపు రెండేళ్లుగా

6లో ▶

## సనాతన ధర్మాన్ని "ఇండియా"
# అంతం చేయాలనుకుంటోంది

**- ప్రధాని సంచలన వ్యాఖ్యలు**

- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై తొలిసారి స్పందించిన ప్రధాని
- సనాతన ధర్మాన్ని ఇండియా కూటమి అంతం చేయాలనుకుంటోందని విమర్శలు
- దేశాన్ని బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపాటు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలోనే పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, బీజేపీ శ్రేణులు ఉదయనిధిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు బీజేపీ కార్యకర్తల నుంచి కేంద్ర హోం మంత్రి అమిత్ షా వరకు ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను

6లో ▶



## ఢిల్లీ లిక్కర్ స్కాంలో
# కవితకు ఈడీ నోటీసులు



**- విచారణకు రావాలని సమన్లు**

- బుధవారం రోజు అప్రూవర్‌గా మారిన అరుణ్ పిళ్లై
- నోటీసులపై స్పందించిన కవిత
- ఈడీ విచారణకు వెళ్లడం లేదని స్పష్టం
- లీగల్ టీం చూసుకుంటుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. నేడు (సెప్టెంబర్ 15) విచారణ హాజరు కావాలని తాజాగా సమన్లు జారీ చేశారు.

6లో ▶

## ఎట్టకేలకు బెయిల్ కోరిన
# చంద్రబాబు

**- ఎల్లుండి విచారణకు వచ్చే ఛాన్స్**

- బెయిల్ కోసం ఏసీబీ కోర్టులో లాయర్లు పిటిషన్
- అంగళ్ల కేసులో బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో హైకోర్టుకు బాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫున లాయర్లు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్

6లో ▶

## నీటిలో
# మెట్రో మార్గం

- దేశంలోనే తొలిసారి నీటి అడుగుభాగంలో మెట్రో
- డిసెంబరులో ప్రారంభం కానున్న మెట్రో రైలుసేవలు
- ఎలాంటి ఇబ్బందులు లేకుండా గమ్యస్థానాలకు ప్రయాణికులు

6లో ▶



# టీడీపీ - జనసేన పొత్తు కరారు

**- యుద్ధానికి సిద్ధమని పవన్ కళ్యాణ్ ప్రకటన**

- చంద్రబాబుతో పవన్, బాలయ్య, లోకేష్ ములాఖత్
- వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయి
- ఆ ఒక్క కారణంతోనే ఈ నిర్ణయం
- జైలు బయటే సంచలన ప్రకటన చేసిన జనసేనాని



రాజమండ్రి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజకీయాలు మరో మలుపు తిరిగింది. మొన్నటి వరకు టీడీపీతో పొత్తుపై ఆచీతూచీ మాట్లాడిన పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో పోటీపై కుండబద్దలు కొట్టారు. మొన్నటి వరకు వచ్చే ఎన్నికల్లో పోటీపై నిర్ణయం తీసుకోలేదని మొన్నటి వరకు ఆలోచిస్తూనే ఉన్నానన్నారు. కానీ ఇవాళ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ, తెలుగు దేశం కలిసి వెళ్తాయని చెప్పారు. ఈ నిర్ణయం రెండు పార్టీల భవిష్యత్‌కు సంబంధించి కాదని రాష్ట్రానికి సంబంధించిన నిర్ణయం అన్నారు. వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని విడివిడిగా పోటీ చేస్తే దశబ్దాలైనా ఇదే అరాచకం కొనసాగుతుందన్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని సీట్ల పంపకంపై తర్వాత మాట్లాడతానన్నారు. రెండు పార్టీలు కలిసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి కార్యాచరణను రూపొందిస్తామన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ములాఖత్ అయ్యారు. చంద్రబాబు అరెస్టు, ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. చంద్రబాబుతో ములాఖత్ తర్వాత ముగ్గురు నేతలు ప్రత్యేకంగా సమావేశమై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ములాఖత్ రాష్ట్రానికి చాలా ముఖ్యం అన్నారు పవన్ కళ్యాణ్. టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి వెళ్లాలనేది తన కోరిక అని చెప్పారు. ఈ విషయాన్ని పదే, పదే చెప్పాను బీజేపీకి

6లో ▶

## 21 వరకు బీఆర్ఎస్
# వరుస కార్యక్రమాలు

**- నేడు 9 చోట్ల భారీ ర్యాలీలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్ హడావుడి కనిపించనుంది. నేటి నుంచి ఈనెల 21 వరకు వరుస కార్యక్రమాలకు ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. నేడు వేలాది మందితో మెడికల్ ర్యాలీలు నిర్వహించనుంది. నేడు రాష్ట్రంలో ఏకకాలంలో తొమ్మిది జిల్లాల్లో కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జనగామ, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, వికారాబాద్, ఖమ్మం జిల్లాలలో కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభ మవుతున్నాయని ప్రకటించారు. దీంతో ఆయా జిల్లా కేంద్రాల్లో కనీసం 15 వేల నుంచి 20 వేల మందితో భారీ ర్యాలీలు నిర్వహించేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు. ఇక, రేపు 16వ తేదీ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగనుంది. సీఎం కేసీఆర్ నార్లాపూర్ దగ్గర ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చిన వారికి కలశాలతో కృష్ణానీటిని అందిస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఆ నీటిని ఆయా గ్రామాల చెరువులో చల్లేలా ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు ప్రాజెక్టును ప్రారంభించిన మరుసటి రోజు అంటే ఈనెల 17న ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి పల్లె నుంచి సర్పంచులు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు కలశాలతో కృష్ణమ్మ నీటిని ఊరేగింపుతో తెచ్చి గ్రామాల్లోని దేవాలయాల్లో దేవుడి విగ్రహాలకు అభిషేకం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఇక, ఈనెల 17న జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. భారత యూనియన్‌లో తెలంగాణ విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకొని అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు

6లో ▶

# జనసేనతోనే ఉన్నాం

**- పొత్తులపై ఢిల్లీలో నిర్ణయం - ఏపీ బీజేపీ ప్రకటన**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీతో కలిసి వెళ్తున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించడం సంచలనం అయింది. ఇప్పటి వరకూ బీజేపీ, జనసేన పొత్తులో ఉన్నాయి. సాంకేతికంగా ఆ రెండు పార్టీలు పొత్తుల్లో ఉన్నాయి కానీ ఇంత వరకూ ఎక్కడా కలిసి పని చేయలేదు. పోరాటాలు చేయలేదు. ఇప్పటికే తాము జనసేనతో పొత్తులోనే ఉన్నామని బీజేపీ చెబుతోంది. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత బీజేపీ మీడియా విభాగం పొత్తులపై తమ అభిప్రాయాన్ని విడుదల చేసింది. జనసేనతోనే పొత్తులో ఉన్నామని పొత్తులపై కేంద్ర పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయం వ్యక్తం చేశారని కానీ పొత్తుల అంశం బీజేపీ జాతీయ నాయకత్వం

6లో ▶



## మాదాపూర్ డ్రగ్స్ కేసులో
# హీరో నవదీప్.?

- మాదాపూర్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం
- తెరపైకి మరోసారి నవదీప్ పేరు
- నవదీప్ డ్రగ్స్ కస్టమర్‌గా ఉన్నాడంటూ వ్యాఖ్యలు

6లో ▶



## మీడియాపై
# ఇండియా కూటమి ఆంక్షలు

- కొన్ని టీవీ ఛానళ్లు, యాంకర్లు, షోల బహిష్కరణ

6లో ▶

- వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్న కారణంతో నిర్ణయం



# వ్యవసాయ విప్లవం రావాలి

## ప్రకృతి వనరులతో ఈ ఆర్గానిక్ పెస్టిసైడ్స్ తయారి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆరోగ్యమే మహా భాగ్యం. ఎంత కష్ట పడినా, సంపాదించినా, ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు. ఈ ఉరుకుల పరుగుల ప్రపంచంలో ప్రతి ఒత్తిడితో కూడుకున్న జీవితానికి నాణ్యమైన, మేలైన ప్రకృతి వర ప్రసాదమంటి ఆహారం అందరికీ అవసరం. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ విప్లవం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దాంతో జన్యుపరమైన మార్పులతో నూతన వంగడాల సృష్టి నిరంతరం జరుగుతూనే వుంది. దానికి తోడు పంట అధిక దిగుబడి కోసం వాడుతున్న రసాయన ఎరువులు విచ్చలవిడిగా వాడకం జరుగుతోంది. సస్య రక్షణలో భాగంగా అనేక పురుగు మందులు వాడాల్సిన అవసరం ఏర్పడుతోంది. దాంతో మనం తీసుకునే ఆహారంలో మందుల అవశేషాలతో కూడుకున్న ఆహారాన్ని తీసుకోక తప్పడం లేదు. వాటిని తీసుకోవడం మూలంగా మన శరీరాలలో కూడా మార్పులు సంభవిస్తున్నాయి. మెటబాలిజమ్ దెబ్బ తింటోంది. శరీరంలోని ఆర్గాన్లు దెబ్బతింటున్నాయి. చిన్న వయసులోనే ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారు. అందుకే ప్రజలందరిలోనూ ఇప్పుడిప్పుడే అవగాహన వస్తోంది. కానీ ఇప్పటికే విస్తృతంగా, అవసరాన్ని మించి రసాయన ఎరువుల వాడకం జరిగిపోయింది. దాంతో భూమిలో సారం దెబ్బతిన్నది. గతంలో రైతులు పూర్తి స్థాయిలో తయారీ కంపోస్టు ఎరువులను వినియోగించే వారు. రాను రాను వాటిని పూర్తిగా తగ్గించేసి, అధిక దిగుబడుల కోసం అవసమయ్యే ఎరువుల వాడకం విపరీతంగా పెరిగింది. దాంతో పండే ప్రతి పంటలోనూ పోషకాలన్నా, రసాయన మూలకాలే ఎక్కువ వుంటున్నాయి. అవి మనుషుల శరీరాలను పీల్చి పిప్పి చేస్తున్నాయి. కూరగాయల సాగు చేసే రైతులు మోతాదుకు మించి కూడా రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించడం పర్యావరణ అసమతుల్యతకు కూడా కారణమౌతున్నాయి. రసాయన ఎరువులు, పురుగు మందుల మూలంగా వాతావరణం కూడా కాలుష్యమౌతోంది. అటు నీరు, ఇటు గాలి, తినే ఆహారం అన్నీ కాలుష్య కారకాలుగా మారిపోడంతో మనుషుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోతోంది. లేని లేని రోగాలు వచ్చిపడుతున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంక్రమిస్తున్నాయి. అందువల్ల శ్రేష్ఠ అగ్రీ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్గానిక్ పెస్టిసైడ్స్ అందజేస్తున్నారు. ఇది అటు భూసారం పెంపకానికి ఉపయోగపడుతుంది. ఇటు పంటలలో ఎలాంటి విష రసాయనాలు లేని పంటలను అందజేస్తుంది. పూర్తిగా సహజ సిద్ధమైన, ప్రకృతి వనరులతో ఈ ఆర్గానిక్ పెస్టిసైడ్స్ తయారు చేయడం జరుగుతోందని కంపనీ డైరెక్టర్లు బాబూ రావు, శ్రీనివాసరావు, సూర్య ప్రకాశ్ రావులు వివరించారు. హైదరాబాదు కేంద్రంగానే ఈ ఆర్గానిక్ ఉత్పదన ఎరువుల తయారీ జరుగుతోందని వారు తెలిపారు.

ఆర్గానిక్ ఎరువుల తయారీ రంగంలో శ్రేష్ఠ అగ్రిసైన్స్ ప్రైవేటు లిమిటెడ్ వ్యవసాయ రంగంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తోందని వారు వివరించారు. ఆపరేషన్ అఫ్ సేల్స్ ఇంచార్జి పావనకుమార్ మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలలో రైతులకు, అందిస్తున్నామన్నారు. శ్రేష్ఠ అగ్రి సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి అన్ని రకాల పంటల ఉత్పదనలకు అందుబాటులో వున్నాయని మార్కెటింగ్ మేనేజర్ చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# తిమ్మనగారిపాలెం పరిశ్రమ యాజమాన్యంపై బెదిరింపుల ఘటనలో కేసు నమోదు

- ఇన్ ఫ్లూయన్స్ వస్త్ర దుకాణ యజమాని చంద్రశేఖర్ రెడ్డిపై 448, 506 సెక్షన్ల కింద కేసులు,ఎఫ్ఐఆర్ నమోదు
- గోప్యంగా ఉంచడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన విభేదాల కారణంగా బెదిరింపులకు పాల్పడినట్లు పిర్యాదు అందినట్లు తెలిపిన పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన చిల్లకూరు ఎస్సై బి.గోపాల్





నెల్లూరు(ప్రశ్నన్యూస్) మారిన సామాజిక పరిస్థితుల నేపథ్యంలో నగర సంస్కృతి పెరిగిపోయింది.విలాసవంతమైన జీవితానికి ఎక్కువగా అలవాటుపడుతున్నారు.ఈ నేపథ్యంలో తేలికగా సంపాదించాలనే ఆలోచనతో కొందరు మోసాలకు తెగుబడుతున్నారు. అలాగే యువత కూడా పెడదోవ పడుతున్నారు.మూలంగా రోజురోజుకు ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నాయి. కొంత కాలంగా పోలీసు స్పందన కార్యక్రమంలో వస్తున్న వినతుల్లో 50 శాతం ఆర్థిక నేరాలకు సంబంధించినవి కావడం గమనార్హం..పలు పోలీస్ స్టేషన్ లలో ఆర్థిక నేరాలపై కేసులు కూడా నమోదు అవుతున్నట్లు తెలుస్తోంది.జిల్లాలో ఇటీవల కాలంలో చిట్టీల పేరుతో కోట్లు వసూలు చేసి పారిపోతున్న ఘటనలు కూడా వరుసగా నమోదవుతున్నాయి.అలాగే వడ్డీల పేరుతో డబ్బులు తీసుకుని ఐపీ పెడుతున్న వారు ఉన్నారు..పలు వ్యాపారాల్లో ఇన్వెస్ట్ చేసి మీ డబ్బును రెట్టింపు చేస్తామంటూ పలువురిని నమ్మ పనికి బురిడీ కొట్టించే వాళ్ళు ఉన్నారు.ఇవి కాకుండా భూముల కొనుగోళ్లు, అమ్మకాల పేరుతో డబ్బులు కాజేసి తర్వాత పత్తాలేకుండా పోతున్నారు. ఇలా ఈ కలియుగంలో ఎన్నో రకరకాల మోసాలకు పాల్పడుతూ ఉన్న ఎన్నో సంఘటనలను మనం చూస్తూనే ఉన్నాం.ఇంత భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటున్నా సదరు నిందితులపై చర్యలు నామ మాత్రమే అని చెప్పవచ్చు. డబ్బే పరమావధిగా పలు అక్రమాలకు మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులు అదే డబ్బుతో కొందరిని మేనేజ్మెంట్ చేసుకుంటూ వస్తున్నారని విమర్శలు కూడా అనేకం ఉన్నాయి.దాదాపుగా ఇటువంటి సంఘటనే ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో చోటుచేసుకుంది..ఆగస్టు 29వ తారీఖున చిల్లకూరు మండలం తిమ్మనగారిపాలెం గ్రామానికి సంబంధించి బయోటిక్ ప్రొడక్ట్స్ మేనేజర్ కె.వెంకటేష్ అనే వ్యక్తి తన దృష్టికి తీసుకువచ్చి చిల్లకూరు పోలీస్ స్టేషన్ నందు బుస్సారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి అనే వ్యక్తి పైన ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ గోపాల్ మీడియాకు వెల్లడించారు.మే నెల 2 వ తారీఖున చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి సదరు పరిశ్రమను కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో పరిశ్రమ యాజమాన్యం వద్దకు వెళ్లి సుమారు ఒక కోటి 22 లక్షలకు కొనుగోలు చేయాలని చర్చలు జరిపి సగం అమౌంట్ ఒక నెల తర్వాత మిగతా సగం మరో రెండు నెలల తర్వాత చెల్లిస్తామని మాట్లాడుకుని ఒప్పందం చేసుకోగా ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేయవలసిన చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఒప్పంద ప్రకారం అమౌంట్ చెల్లించకపోవడంతో ఆ పరిశ్రమ యాజమాన్యం డీల్ ను క్యాన్సిల్ చేసుకున్నట్లు తెలిసిందన్నారు.దీంతో కక్ష పెంచుకున్న చంద్రశేఖర్ రెడ్డి సదరు పరిశ్రమ యాజమాన్యాన్ని ఈ కంపెనీని నాకు అమ్మకుండా మరెవరికి అమ్ముతారో చూస్తామని, మీ అంతు చూస్తామంటూ పలుమార్లు బెదిరింపులకు పాల్పడటమే గాక అక్కడ పనిచేసే పలువురు కార్మికుల సైతం మందలించారని ఆరోపిస్తూ తమ దృష్టికి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.ఈ క్రమంలో సదరు నిందితునిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశామని, 448 , 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చిల్లకూరు ఎస్సై గోపాల్ తెలియజేశారు..ప్రస్తుతం ఈ కేసు విషయమై విచారణ చేపట్టామని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి గూడూరు పట్టణంలో గత కొన్నేళ్లుగా ఇన్ ఫ్లూయన్స్ పేరుతో వస్త్ర దుకాణాలు నడుపుతున్నట్లు తెలిసింది. జిల్లాలో సదరు వస్త్ర దుకాణం పేరిట పలు బ్రాంచ్ లను కూడా నడపగా దివాలా తీయడంతో బ్యాంకులకు టోకరా వేసినట్లు తెలిసింది.గూడూరు సిటీ యూనియన్ బ్యాంక్ కు కోట్ల రూపాయల లోన్ తీసుకుని బకాయిలు చెల్లించకపోవడంతో నోటీసులు పంపినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.బ్యాంకు అదికారులు గూడూరు డీఎస్పీ కు 26 కోట్లు లోన్ విషయం మీద ఫిర్యాదు చేసి ఉన్నట్లు గుసగుసలు వినిపించాయి.దానికి సంబంధించి ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని పలువురు అంటున్నారు.

ఇదే కాకుండా చంద్రశేఖర్ రెడ్డి గూడూరు పటణంలో చాలా మంది దగ్గర కోట్లలో డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వడం లేదని గూడూరు పట్టణంలో విమర్శలు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు తనపై కేసు నమోదు అయిన విషయం బయటకు పొక్కకుండా సదరు వ్యక్తి చాలా జాగ్రత్తలు తీసుకుంటూ కొందరినీ మేనేజ్ చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని పలువురు అంటున్నారు.ఈ క్రమంలో గూడూరు నియోజకవర్గంలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారుతోంది.కానీ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని సఫలం కావడం లేదని ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో అమాయకులను మోసగిస్తున్న అక్రమార్కులను క్షేత్రస్థాయిలో నిఘా ఉంచి చట్టరీత్యా శిక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- మండల విద్యాశాఖ అధికారులు
- శైలజా ,చంద్రయ్య,
- ఏకలవ్య మోడల్ గిరిజన గురుకులపాఠశాల ప్రిన్సిపల్ రజిని





ఓజిలి ( ప్రశ్న న్యూస్) క్రీడలతోనే మానసిక ఉల్లాసం దేహదారిద్యంతో పిల్లలు శక్తివంతులుగా ఎదుగుతారని ఆరోగ్యం చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారులు శైలజా చంద్రయ్య, ఏకలవ్య మోడల్ గిరిజన గురుకులపాఠశాల ప్రిన్సిపల్ రజిని. తెలిపారు.ఓజిలి మండలంలోని వెంకటరెడ్డి పాళెం పంచాయతీ పరిధిలోని వాకాటివారి కండ్రిగ లోని ఏకలవ్య మోడల్ గిరిజన గురుకుల బాల బాలికల గురుకుల పాఠశాలలో గురువారం మండల కోఆర్డినేటర్ హరిబాబు ఆధ్వర్యంలో వివిధ ఉన్నత విద్యార్థిని, విద్యార్థులకు 59 ఎఫ్ క్రీడా పోటీలు హెూరాహెూరీగా మండల స్థాయిలో నిర్వహించారు. వివిధ కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, త్రో బాల్, అథ్లెటిక్స్ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను ఎంపిక చేశారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు కబడ్డీ, త్రోబాల్, ఖోఖో క్రీడా పోటీల్లో పాల్గొన్న వారిని ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వాళ్ళని ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు శైలజా, చంద్రయ్య, అదేవిధంగా మండలములో అన్ని పాఠశాల విద్యార్థులు వివిధ పోటీలిలో, ఎంపిక చేశారు . రెండు రోజులపాటు జరిగే పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడలు ఉత్సాహంతో మానసిక ఉల్లాసానికి దేహదారుధ్యానికి ఉపయోగిస్తాయని పిల్లలకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విజేతలను మండల ,జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి ప్రతిభ కనపరిచిన వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయస్థాయిలో ఆడించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు హరిబాబు, పరంధామయ్య. చెంచుకుమార్, రమేష్, మల్లా, మనోజ్ కుమార్ మొదలగు ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నట్లు మండల కోఆర్డినేటర్ హరిబాబు తెలియజేశారు.

# బీసీలను విస్మరించిన బీసీ ప్రధాని మోడీ



మంథని( ప్రశ్న న్యూస్) భారత దేశ మొదటి బీసీ ప్రధాని నరేంద్ర మోడీ బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి ఒక ప్రకటనలో విమర్శించారు. మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కేవలం 27 శాతం మాత్రమే బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కొనసాగుతున్నదని అన్నారు. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కనీసం 56 శాతం ఉండాలని అన్నారు. అలాగే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ లేదని వాపోయారు. అగ్రవర్ణాలను దీటుగా ఎదుర్కోలేక బీసీలు చట్టసభల్లో అడుగుపెట్ట లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల చట్టసభలో బీసీలకు 50 శాతం సీట్లు రిజర్వు చేయాలని అన్నారు. కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల ఏర్పాటు చేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో క్యాబినెట్లో బీసీ మంత్రిత్వ శాఖ ఉండేటట్లు చట్టంలో మార్పులు చేయాలని అన్నారు. ప్రధాని అధానీ, అంబానీలకే కాదు తన బీసీ జాతిని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని కోరారు. ఈ పార్లమెంట్ చివరి సమావేశాలు 18 సెప్టెంబర్ నుండి ప్రారంభం అవుతున్నందున ప్రధాని మోడీ బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా చేసి బీసీలకు న్యాయం చేయాలని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు బీసీ సెల్ మంథని అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, రామగిరి మండల అధ్యక్షులు బండారి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కమాన్పూర్ అధ్యక్షులు గుంజపడుగు రవి ఉన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో హిందీ భాషా దినోత్సవం




మంథని( ప్రశ్న న్యూస్) మంథని మునిసిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వ్యాసరచన కవి సమ్మేళనం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు హిందీ విభాగ అధ్యాపకులు ఎండి జాఫర్ హుస్సేన్ నాగరాజు కదిరా యమున హిందీ భాష ఆవశ్యకతను పిల్లలకు వివరంగా తెలియజేసినారు ఇట్టి కార్యక్రమం నిర్వహించినందుకు పాఠశాల యజమాన్యం అర్హ శ్రీనివాస్.సుదర్శన్ రెడ్డికి.అభినందనలు తెలియజేసినారు వీరితోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఏమైంది.?

## నీ కుటుంబానికి ఉద్యోగాలు ఇవ్వడమేనా కెసిఆర్.?

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిన్న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిరుద్యోగులకు మద్దతుగా చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ పెద్దపెల్లి జిల్లా,మంథని పట్టణంలో మండల శాఖ,పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం ఇస్తానని,రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న, ఎటువంటి చలనం లేదని విమర్శించారు. కెసిఆర్ కుటుంబంలో హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావుకు ఉద్యోగాలు ఇచ్చాడని ఎద్దేవా చేశారు. ఎంపీగా ఓడిపోయిన బిడ్డ కవితకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఉద్యోగం ఇచ్చావు. మరి మా కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం వద్దా అని నిలదీశారు. పేద మధ్యతరగతి తల్లిదండ్రులు వాళ్ల పిల్లల కొరకు అప్పులు చేసి మరి ప్రైవేటు కోచింగ్ సెంటర్లో చదివిస్తుంటే 9 సంవత్సరాలు గడిచినా నోటిఫికేషన్లు వేయక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారో కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దీనికి కారణం నువ్వు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని ప్రజలందరిని మోసం చేసి న్యాయం చేయమని అడిగితే బిజెపి పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందడం కెసిఆర్ కే చెల్లిందని అన్నారు. మా మంథని ప్రాంతంలో ఇద్దరు నాయకులు ఒకరు ఎమ్మెల్యే,ఒకరు జడ్పీ చైర్మన్ ఉండి కూడా స్థానిక యువతకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా,ఒక పెద్ద కాలేజ్ కూడా తీసుకురాని అసమర్థులను ఎందుకు గెలిపించామని ఈరోజు ప్రజలు బాధపడుతున్నారన్నారు.బిజెపి ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని, ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బిజెపి పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు,యువ నాయకులు,వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచన మేరకు వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని తీర్మానించిన జగిత్యాల పురపాలక సంఘం.విద్యుత్ శాఖకు ముందస్తు గానే వినాయక మండపాల విద్యుత్ బిల్లు 4లక్షల 68 వేలు డి ఈ రాజిరెడ్డి కి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెల్లించిన జగిత్యాల పురపాలక సంఘం.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ , డి ఈ రాజేశ్వర్,కౌన్సిలర్ లు,కొ ఆప్షన్ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ సమీక్ష సమావేశం



మంథని( ప్రశ్న న్యూస్ ) ఆర్డీవో కార్యాలయంలో గురువారం గణపతి నవరాత్రుల నిర్వహణ సమీక్షా సమావేశం ఆర్డీవో హనుమ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ - 2 రాణి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. సతీష్, విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ మల్లయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు పోతర వేణి క్రాంతి కుమార్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో షీ టీం పై అవగాహన. మహిళల భద్రతకై.




మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఏఎస్ఐ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క విద్యార్థినిలకు మహిళా ఉపాధ్యాయులకు షీ టీం పై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు మహిళలకు ఎలాంటి అపాయ సమయము ఎదురైన సందర్భంలో ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి వివరిస్తూ వారి యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 1930 6303923700 కి గాను వన్ డబల్ జీరో పి గాను డయల్ చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరిస్తూ స్మార్ట్ ఫోన్ వాడకంపై అవగాహన కల్పిస్తూ గోప్య సమాచారం ఎవరికి పంపకూడదని, వాట్సాప్ ఫేస్బుక్లలో డిపి లకు తమ ఫోటోలు పెట్టకూడదని, తెలియని లింకులు తెరవకూడదని ఓటీపీలను షేర్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి గార్లతో పాటు షీ టీం సభ్యులు స్నేహలత, సురేష్ లు, విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయులు, మహిళా పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**



మంథని( ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లా మంథని మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎలగందుల అజయ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ మా నీళ్లు ,మా నిధులు , మా నియమాకాలు మాకు కావాలని మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడి అసువులు బాసిన విద్యార్థి అమరవీరులను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి విద్యార్థి లోకం బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా చోద్యం చూస్తుందని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని , ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .సంక్షేమ హాస్టల్స్ లో పక్క భవనాలు ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ,అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, విద్యార్థుల సౌకర్యార్థం అన్ని గ్రామాలకు బస్సు ప్రయాణించే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకోర బడ్జెట్ కేటాయించి,మద్యం షాపులను బదులకన్న ఎక్కువగా పెంచిపోస్తున్నదన్నారు. విద్యార్థి లోకం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను గమనించాలని ఆయన కోరారు. విద్యార్థి సమస్యలను పరిష్కరించేంతవరకు ఏఐఎస్ఎఫ్ గా ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం మంథని మండలంలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శిగా ఎనగందుల అజయ్,అధ్యక్షులుగా డి. రసజ్ఞ,ఉపాధ్యక్షులుగా ఎం. ప్రీతి,సహాయ కార్యదర్శిగా ఎస్.కె రహిమా,కోశాధికారిగా జి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 లో నాగారం గ్రామపంచాయతీకి అవార్డు.



మంథని( ప్రశ్న న్యూస్ )పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామపంచాయతీ రెండు వేల జనాభా కలిగిన కేటగిరీలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో అవార్డు ప్రదానం చేశారు. ఇట్టి అవార్డు గ్రహీత లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 10లక్షల రూపాయలు ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నుండి విడుదల చేయాలని గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. నాగారం గ్రామపంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అవార్డు సాదించేందుకు పోటి కొరకు ప్రతిపాదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగారం సర్పంచ్ ని పంచాయతీ కార్యదర్శిని శాలువా మెమెంటో తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తప్పకుండా అవార్డు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి అవార్డు సాధించినందుకు అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాస్ , డీపీఓ చంద్రమౌళి, ఎస్బీఎం కన్సల్టెంట్ లు రాఘవులు, రేణుక, ఎంపిడిఒ రమేష్, ఎంపీఓ అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ కన్వీనర్ గా రఘునాథ్ యాదవ్ నియామకం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 16,17న హైదరాబాద్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ (సిడబ్ల్యూసి) సమావేశాలకు, విజయ భేరి సభకు పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ కన్వీనర్ గా శేరిలింగంపల్లి యువ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

# సామాజిక చైతన్యానికి ప్రతీక కాళోజీ

**-సెంట్రల్ వర్సిటీ తెలుగు శాఖ ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సామాజిక చైతన్యానికి, ఉద్యమానికి ప్రతీక కాళోజీ నారాయణరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు శాఖ, హెచ్ సియు ఆధ్వర్యంలో గురువారం నాడు కాళోజీ నా రా య ణ రా వు జయంతోత్సవాన్ని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సెప్టెంబర్ 9 వతేదీన పుట్టిన కాళోజీ జయంతిని ఆరోజు తెలుగు శాఖ అధ్యాపకులు వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో వక్తలుగా పాల్గొనడం వల్ల జరుపుకోలేకపోయామని అందువల్ల నేడు జరుపుకుంటున్నామని శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య పిల్లలమర్రి రాములు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా చైతన్యాన్ని పెంపొందించడంలో కాళోజీ నారాయణరావు పాత్ర చిరస్మరణీయమైందని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. చిన్ననాటి నుంచి కాళోజీ తిరుగుబాటు లక్షణాలు ఉన్నవారనీ, నిజామ్ కాలంలో తెలుగు భాష, తెలుగు వాళ్ళందరికోసం కాళోజీ పోరాడారని, దానిలో భాగంగానే విశాలాంధ్ర ఉద్యమాన్ని, హైదరాబాద్ రాజధానికావాలనడాన్నీ చూడాలన్నారు. తర్వాత తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని 1969 ఉద్యమంలో ఎత్తి చూపించారని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. కాళోజి భాషాప్రయోగాలను, వాటిలోని ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు. ఈ సమావేశానికి డా.భూక్యా తిరుపతి స్వాగతం పలుకగా, ఆచార్య డి.విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఆచార్య ఎం.గోనానాయక్, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.రాగ్యా నాయక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పండుగల ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**-మియాపూర్ ఏసిపి నరసింహారావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మియాపూర్ ఏసిపి నరసింహ రావు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం హాఫీజ్ పెట్ లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో స్థానికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహారావు, మియాపూర్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ లు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒకరినొకరు సహకరించుకుంటూ ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అమాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు డిఐ కాంతారెడ్డి ఎస్ఐలు జగదీష్, వెంకటేశ్వర్లు, దశరథ్, మీనా, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్ నియామకం



గోదావరిఖని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామానికి చెందిన ఇరుగురాల పరమేశ్వర్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు.అదేవిధంగా పేరపల్లి గ్రామానికీ చెందినా బోగే రవితేజని సైతం బీజేవైఎం కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు బుధవారం రోజు చంద్రు పట్ల సునీల్ రెడ్డి వారికి నియామకం పత్రం అందజేయడం జరిగింది. కాగా ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పధవి ఇచ్చినా చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు అరెస్ట్ ముమ్మాటికీ కక్షసాధింపు చర్య

**-ఎన్ఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు వాకలపూడి రంగరాయ ప్రసాద్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు ముమ్మాటికీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలో భాగమేనని బిఆర్ఎస్ పార్టీ ఎన్.ఎం.సీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని, వైఎస్ జగన్ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజకీయ కక్షతోనే అపార పాలన, రాజకీయ అనుభవం గల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్ల వ్యవహరించిన తీరు దుర్మార్గం అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయ వేధింపులకు గురిచేయడం సరికాదని, అణచివేత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటివని, భారతీయ జనతా పార్టీ (భాజపా) కనుసన్నల్లోనే భాజపా పెద్దల సహకారంతో వై.సి.పి పార్టీ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు వంటి ముఖ్యనేతలను కేసుల పేరుతో అరెస్టు చేసి, బయపెట్టేందుకు భాజపా ప్రయత్నిస్తుందని, అక్రమ అరెస్టులతో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేరని, ఇలాంటి కక్షపూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి అక్రమ కేసులను సమాజం హర్షించదని వాకలపూడి రంగరాయ ప్రసాద్ వాపోయారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**- డ్రైనేజీ పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలసి ముఖ్య ముఖ్యతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల గిడ్డంగి బస్తీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం కార్పొరేటర్ బస్తీలో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసే పనులను చేస్తుందని అన్నారు. బస్తీలో వేస్తున్న డ్రైనేజీ పైప్లైన్ పనులు పూర్తయిన వెంటనే దానిపై రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులు చేయిస్తున్నందుకు అలాగే సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నందుకు గిడ్డంగి బస్తీ వాసులు ఆనందిస్తూ కార్పొరేటర్ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏ జీ ఏం సుబ్రహ్మణ్యం రాజు, డీ జీ ఏం నాగప్రియా, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, యాదగిరి గౌడ్, కటిక రామ్ చందర్, గోవింద్ చారీ, గడ్డం రవి యాదవ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శశికాంత్, దర్గా మధు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, శివదత్తు, సుశాంత్, రాజు, భార్గవ్, సుధాకర్, సురేష్, ప్రేమ్నాథ్, లక్ష్మణ్, నరేష్, సయ్యద్ నయీమ్, రవికిరణ్, రంజిత్, ప్రవీణ్, సత్యనారాయణ, నర్సింహా, సాయినందన్, తుకారాం, పెంటయ్య, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, ముంతాజ్ బేగం, నిరూప, దివ్య, చంద్రకళ, సరిత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని చంద్రుడిపై మసి పూయడం తగదు

**-మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

**-కలిసి ఉద్యమిస్తాంసైకోప్రభుత్వాన్ని తరిమి కొడతాం**

**-చంద్రబాబు కడిగిన వజ్రంలాగా బయటకు వస్తారు**

**- వైకాపా దిగజారుడు రాజకీయాలు**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) మచ్చలేని చంద్రుడు పై మసి పూసి సైకో ఆర్థిక నేరస్థుడు.జగన్ మోహన్ రెడ్డి ఆనందాన్ని పొందుతున్నాడని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బాబు కి తోడుగా మేము సైతం లో బాగంగా నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా గూడూరు నియోజకవర్గం లో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నియోజకవర్గ ఇంచార్జ్ %--%పాశం సునీల్ కుమార్ మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూజాతీయ అధ్యక్షులు చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం బాబు కి తోడుగా అనే నినాదంతో మేము ఈ దీక్షలు చేస్తున్నాము.మా నాయకుడు చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని, ఓటమి భయంతోనే ఈ ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేస్తుంది.ఈ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది.రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసి అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తే, ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయించి మా నాయకుని రిమాండ్ కి పంపింది.స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లబ్ది పొందిన సాఫ్ట్ వేర్ లు అనేక మంది మా నాయకునికి అండగా నిలబడి ఉన్నారు. అందులో దోపిడీ జరిగి ఉంటె ఈ రోజు వారంతా ఇలా రోడ్ పైకి వచ్చి మా నాయకునికి అండగా ఉండేవాళ్ళు కాదు.ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు మిగతా పార్టీలు కూడా మా వెంట ఉంటూ నడుస్తున్నాయి.మేము చేస్తున్న ఈ దీక్షకు సీపీఐ పార్టీ సభ్యులు కాలేష గారు వచ్చి మద్దతు తెలిపారు.జనసేన తో కలసి ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు స్వస్తి పలుకుతాం అని అన్నారు.ఈ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన రేపు చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, వైసీపీ అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెపుతారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పట్టణ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, దువ్వూరు మధు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,కార్యనిర్వాహక కార్యదర్శి రవీంద్ర రెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అద్యక్షులు ఇస్రాయెల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అద్యక్షులు అబ్దుల్ రహీం,ఎసి సెల్ అద్యక్షులు ఎసుపాక పెంచలయ్య,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావని రెడ్డి,గుండాల భారతి, తాళ్ళసుబ్బమ్మ,గుండాల శ్రీదేవి, సరస్వతమ్మ,దాసరి శైలజ,నూర్జహాన్, లక్ష్మి,సుధా,నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కవిత



మహబుబ్ నగర్ (ప్రశ్న న్యూస్) మహబుబ్ నగర్ పట్టణం లోని క్రీస్తుజ్యోతి విద్యాలయంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కవితను ఉత్తమ ఉపాద్యాయురాలిగా ఎంపిక చేసి రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అవార్డును అందచేసారు. పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో మహబుబ్ నగర్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున ఈ అవార్డును అందచేసారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు ఈ అవార్డుకు ఎంపిక కావడం వల్ల మరింత భాధ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# అర్హులు ఓటర్ నమోదు చేసుకోవాలి.

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల(ప్రశ్న న్యూస్)అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, మరో ముగ్గరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా అన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా పోలీసు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక విరూపాక్ష గార్డెన్ లో జిల్లాలోని కళాశాల విద్యార్థులకు యువత %--% మంచి భవిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన పేరుతో పాటు మరో ముగ్గరి పేర్లను నమోదు చేయిస్తే బాలురు, బాలికలకు వేరు వేరుగా ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. 18 ఏళ్లు ఆ పైబడిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో సమీపంలోని బూత్ స్థాయి అధికారులు, ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గాని నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతీ సంవత్సరం జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఇచ్చిందని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండే వారు తమ పేరును నమోదు చేసుకోవచ్చని అన్నారు. చట్టం కల్పించిన హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగ పరచుకొని తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, బాధ్యతగా ఓటు హక్కువినియోగించు కోవాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తప్పని సరిగా తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత కలిగి ఉన్న ప్రతీ విద్యార్థి పేరు ఓటరుగా నమోదు చేయడానికి ప్రతీ కళాశాలలో అంబాసిడర్లను నియమించామని తెలిపారు.ఏ ఒక్క విద్యార్థి పేరు కూడా ఓటరు జాబితాలో తప్పిపోకుండా చూసే బాధ్యత ఆయా కళాశాల అధికారులపై ఉంటుందని తెలిపారు. ఓటరుగా తమ పేరు ఉందో, లేదో పరిశీలించుకోవలసిన బాధ్య ప్రతీ ఒక్కరి పై ఉందని, ఆయా కుటుంబం లోని అర్హత గల వారి పేర్లు ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల మంది యువత పేర్లు నమోదు చేయవసి ఉండగా, ఇప్పటి వరకు 15 వేల మంది పేర్లు నమోదు చేశామని తెలిపారు. ఇంకా విద్యా సంస్థలు, పలు ప్రాంతాలలోని యువత పేర్లు నమోదుకు ఈ నెల 19 చివరి తేదని అన్నారు. ఓటరు జాబితాలో నమోదు అయిన పేర్లు, ఫోటో, తదితర సమాచారం తప్పుగా గాని, శాశ్వతంగా వెళ్లిపోయిన, పోలింగ్ కేంద్రాలు మార్పులు, తదితర అంశాలపై కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో యువత భాగ స్వాములు కావాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు శాతం పెంచేందుకు అర్హత ఉన్న ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే జాబితాలో తన పేరును పరిశీలించు కోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ ప్రగతికి యువత అంబాసిడర్ గా వ్యవహరించాలని కోరారు. విజ్ఞాన వంత దేశంగా తీర్చిదిద్దడానికి యువత సహకరించాలని తద్వారా దేశానికి కీర్తి వస్తుందని తెలిపారు. నేటి యువత చేతిలో సాంకేతిక పరిజ్ఞానం ఉందని, వాటిని సత్ప్రవర్తనతో వినియోగించుకోవాలని సూచించారు. నేరపూరిత అవసరాలకు సాంకేతిక సహకారం తీసుకో కూడదని అన్నారు. ఫేస్ బుక్ లో వచ్చే మోసపూరిత, నేర చరిత్ర కలిగిన వాటిని ఫార్ వార్డ్ చేయకూడదని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి కే. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, ఓటరుగా నమోదు చేసుకోవడం తో పాటు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. అంతకు ముందు ఓటరు నమోదు పై రూపొందించిన వీడియో క్లిప్ లను ప్రదర్శించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన స్వప్నిక, దార్శినిక, రాజేశ్వరి లను కలెక్టర్, ఎస్పీ లు సన్మానించారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన




పట్టుదలతో నేర్చుకున్న భారత నాట్యం ప్రదర్శించిన అంజనీ శ్రీ ని కూడా కలెక్టర్, ఎస్పీ లు శాలువతో సత్కరించి కొనియాడారు. అనంతరం సెల్ఫీ పాయింట్ లో కలెక్టర్, ఎస్పీ, అధికారులు, విద్యార్థులు, తదితరులు సెల్ఫీ పాయింట్ లో ఫోటోలు దిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక, పోలీసు కళాకారులు పాటల రూపంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ భోనగిరి నరేష్, సహాయ నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, డిఎస్పి వెంకటస్వామి, నారాయణ, ఎస్ కెఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.అశోక్ తో పాటు పలువురు వివిధ కళాశాలల యాజమాన్యం, ఎన్ ఎస్ ఎస్ అధికారులు, విద్యార్థులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వినాయక చవితికి అనుమతులు తప్పనిసరి

-గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి

-నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)రాబోయే వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఉత్సవ కమిటీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తిరుపతి జిల్లా గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని పలు కుడళ్ళ వద్ద విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు వేడుకల్లో డీజే మరియు అశ్లీల డాన్సులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తూపిలపాలెం సముద్రంలో నిమర్జనం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తామని రాత్రి సమయంలో అనుమతి ఉండదని దీనికి అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో సీఐలు హజరత్ బాబు, దశరథ రామారావు, హరికృష్ణ, ఎస్సైలు పవన్, బ్రహ్మనాయుడు,గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ఆమోదం కోసం మహా దీక్షలు



కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) రేపు జరగబోయే శీతాకాల సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూరాష్ట్ర వ్యాప్తంగా మహా దీక్షలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకుదీక్షలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న మూడో వార్డు మడ్ ఫోర్డ్ చౌరస్తాలో ఉత్తరయ్య గుడిసెలు వద్దనున్న శ్రీ రేణుకా ఆలయం వద్ద మహా దీక్షలు చేపడుతున్నఎమ్మార్పీఎస్ నాయకులు.కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ ఆధ్వర్యంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలోపాల్గొన్నారు . ఉదయం తొమ్మిది గంటలకు దీక్ష ప్రారంభించినఎమ్మార్పీఎస్ నాయకులు, అలాగే బిజెపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో దళిత ముద్దు బిడ్డలను మోసం చేస్తుందని,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే గత కొన్నేళ్లుగా పోరాడుతున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ఈ శీతాకాల సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూకేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ క్రమంలో అటువైపు గా వెళ్తున్న బిఆరెఎస్ సినియర్ నాయకులు , కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుబోయిన్పల్లి వినోద్ కుమార్ దీక్ష శిబిరాన్ని గమనించి ఎమ్మార్పీఎస్ నాయకులు తలపెట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు.అలాగే వినోద్ కుమార్మాట్లాడుతూ బిఆరెఎస్ ప్రభుత్వం వర్గీకరణ కు కట్టుబడి ఉండడమే కాకుండా తెలంగాణ శాసన సభలో బిల్లు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు.సిఎం కేసిఆర్ కితెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతి దళితముద్దు బిడ్డల కోసం“దళిత బంధువు”సంక్షేమ పథకం తో ఇప్పటిదాకా ఎన్నోకుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.ఈ కార్యక్రమంలో దేగలపాడు రంగప్ప,రాజు రత్నం, నరసింహ,మారప్ప, మల్లికార్జున్, పాండు,తిక్కన్న,మోహన్,కే.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి

- తెలంగాణ వైద్య విధాన పరిషత్ జేఏసీ



సెక్రటేరియట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ వైద్యవిధాన పరిషత్ విభాగంలో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వ అలసత్వానికి నిరసన తెలియచేస్తు తెలంగాణ వైద్య విధాన పరిషత్ జేఏసీ తరపున రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావుకు ధర్న నోటీసును అందచేసారు. ఈ సందర్భంగా జేఏసి చైర్మెన్.డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతు తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేసే ఉద్యోగులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతు ఉద్యోగ భాద్యతలను నిర్వర్థిస్తున్నారని, తమ సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినను ఫలితం లేదని, దీంతో జేఏసి ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలను చేపట్టాలని కార్యచరణ రూపొందించుకొని, దానికి అనుగుణంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావుకు నోటీసును అందచేసామని తెలిపుచు తమ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ముఖ్యంగా వాటిలో వైద్య విధాన పరిషత్ ను వెంటనే రద్దు చేసిడైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చాలని, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని, మెడికల్ కాలేజీలుగా అఫ్ గ్రేడ్ అయినా తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యశాల లోని ప్రమోషన్ పోస్టులను యధావిధిగా ఉంచి ప్రమోషన్స్ ఇవ్వాలని,తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు అవసరం ఉన్న పోస్టులను అనుమతించి సిబ్బంది రిస్ట్రక్చర్ చేయాలని, వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని, తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు డియంఈ లో విలీనానికి ఆప్షన్ ఇవ్వాలని317 జీఓ అమలు చేసివెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రతి జిల్లాకు ఒక డిసిఎచ్ఎస్ పోస్టు చొప్పున 33 జిల్లాలకు శాంక్షన్ చేయాలని, వైద్య విధాన పరిషత్ లో ప్రమోషన్ లేని క్యాటగిరి ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని,వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని, వైద్య విధాన పరిషత్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ ని అమలు చేయాలనే డిమాడ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ జేఏసీ కో చైర్మన్ డా. రవూఫ్, సత్యనారాయణ రెడ్డి, పరబ్ కుమార్, కరుణాకర్, కన్వీనర్ సోమమల్లయ్య,కో కన్వీనర్లుఇందిర శ్రీలక్మి, శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, అమృత్ రావు, విజిత, సరస్వతి, సువర్ణలత తదితరులు పాల్గొన్నారు

# ఇది ఆత్మ గౌరవ పోరాటం

అరెస్ట్ లతో అడ్డుకుంటే పోరాటం ఆగదు

మరో రూపంలో నిరసన తెలుపుతాం

హరీష్ కుట్రలు చిత్తు చేస్తూ మెదక్ బంద్ సక్సెస్

మెదక్ ఎమ్మెల్యే ఒట్టి డమ్మి

పెత్తనమంతా హరీష్ రావుదే



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ మెదక్ బంద్ ను అరెస్ట్ లతో అడ్డుకోవాలని చూసిన ప్రజల ఆత్మగౌరవం ముందు మంత్రి హరీష్ రావు కుట్రలు చిత్తు అయ్యాయని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం నాడు ఆయన మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విలేఖర్లతో మాట్లాడారు. మెదక్ బంద్ విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ ప్రజల ఆత్మగౌరవానికి, సిద్దిపేట దొరల పెత్తనానికి మధ్య జరుగుతున్న సమరమే ఈ బంద్ అని ప్రకటించారు. వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలను పోలీస్ స్టేషన్లో పెట్టిన వారికి గట్టి సమాధానం చెబుతామని హెచ్చరించారు. మంత్రి హరీష్ రావు మెదక్ చేసిన అన్యాయం ఇప్పట్లో తీరేది కాదన్నారు. మెదక్ మెడికల్ కళాశాల మాత్రమే కాదు అన్నింటా మెదక్ ను నిండా ముంచిన ఘనుడు, ద్రోహి మంత్రి హరీష్ రావు అన్నారు. మెదక్ ప్రజలకు ఎమ్మెల్యే ఎవరో తెలియదని, పరిపాలన పై పెత్తనం, భర్త దేవేందర్ రెడ్డి, మంత్రి హరీష్ రావుదేనని ఆరోపించారు. మెదక్ ఎమ్మెల్యే ఒట్టి డమ్మి అన్నారు.

# శ్రీశైలంలో నూతన వృద్ధాప్య పింఛన్ల పంపిణీ

సుమారు 32 మంది వృద్దులకుపెన్షన్లు

శ్రీశైలం నాలుగవ సచివాలయంలో కన్వినర్ జిల్లెల లక్ష్మి

పెన్షన్లు స్థానికులకు అందించారు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ )శ్రీశైలం దేవస్థానంలో నూతనంగా వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం సుమారు 40 మంది అర్జీ చేయగా 32 మంది కి పెన్షన్ కార్డులు అందించారు. పాతలాగంగా ఏరియా ఎస్సి కాలనీ శ్రీగిరి కాలనీ కొన్ని ఏరియాలో నివసిస్తున్న వృద్ధులకు నూతన పింఛన్లు శ్రీశైల దేవస్థానం నాలుగవ సచివాలయం కన్వీనర్ జిల్లెల లక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. జిల్లెల్ల లక్ష్మీ మాట్లాడుతూ నూతనంగా అర్జీ చేసినటువంటి పెన్షన్లలో పూర్తిస్థాయిలో పెన్షన్ కార్డులు మంజూరు కావడం అది కూడా నా చేతుల మీదుగా పంపిణీ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే దీనికి సహాయపడినటువంటి, స్థానికీలు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శిల్పచక్రపాణి రెడ్డి కి మన్ననలు వెలువెత్తయ్ అని తెలిపారు.



# ఘనంగా హిందీదివస్ కార్యక్రమం



మహబుబ్ నగర్ (ప్రశ్న న్యూస్) ప్రపంచంలోనే అత్యంత వైవిధ్యమైన సంస్కృతులు కలిగిన దేశాలలో భారత్ ఒకటని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.రాంమోహన్ అన్నారు. హిందీ దివస్ సందర్భంగా గురువారం నాడు తమ పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు, మతాలు, సంప్రదాయాలు. భాషల భిన్నత్వంతో, ప్రజలు ఐక్యతతో జీవిస్తున్నారని తెలిపారు. భారత్ లో హిందీ అత్యంత ప్రముఖమైన భాషఅని,1949 సంవత్సరంలో, హిందీ మన దేశంలో అత్యున్నత హోదాను పొందడంతో అప్పటి నుండి హిందీ మన జాతీయ భాషగా పరిగణించబడుతుందని తెలిపారు. హిందీ భాష ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పురాతన భాషలలో ఒకటికాగా ప్రతి భారతీయుడు వారి మాతృభాషలో మాట్లాడటానికి గర్వపడాలని మనకు గుర్తు చేయడంలో హిందీ దివస్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిషన్, జగదీష్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, వెంకట్రాముడు, తదితరులు పాల్గోన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, చాక్లెట్స్ పంచారు.

# దోమలపెంట శివాలయం కాలనీలో 13 అడుగుల భారీ కొండచిలువ

చాక చక్యంగా పట్టుకున్న స్నేక్ రాజా





శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )దోమల పేట శివాలయం కాలనీ నందు 13 అడుగుల భారీ కొండచిలువ సంచరించడంతో అక్కడ నివసిస్తున్న స్థానికులు చూసి అయాందోళనకు గురయ్యారు. అంత పెద్ద కొండచిలువను చూసి ప్రాణాల వారి చేతిలో పెట్టుకొని విలవిల ఆడారు స్నేక్ క్యాచర్ రాజాకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిగా అక్కడికి చేరుకొని చాలా చాకచక్యంగా వ్యవరించి 13 అడుగుల భారీ కొండచిలను సురక్షితంగా పట్టుకోవడం జరిగింది. దాంతో దోమల పెంట కాలనీ ప్రాంతీయ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఫారెస్ట్ అధికారికి ఎఫ్ బి ఓ మణికంఠ ఆధ్వర్యంలో సురక్షితంగా అడవిలోకి వదలడం జరిగినది, శ్రీశైలం సున్నిపెంట దోమలపెంట ఈగలపెంట లింగాల గట్టు ఎక్కడైనా విషపూరితమైన పాములు గృహాల్లోకి వెళితే వెంటనే స్నేక్ రాజాకు సమాచారం అందిస్తుంటారు, పట్టుకున్న ప్రతి విషపూరితమైన పాములను దగ్గరలో ఉన్న అడవి ప్రాంతాలలో సురక్షితంగా విడిచిపెడుతుంటాడు ప్రాణహాని కలగకముందే అక్కడికి చేరుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎటువంటి పామైనా పట్టుకోవడం జరుగుతుంది స్థానికుల సేవలో స్నేక్ క్యాచర్ రాజా కొనసాగుతూ ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# మెడిసిన్ విద్యార్థికి అండగా బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్) మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కైలాసగిరి కి చెందిన బొడ్డు అశ్విని నల్గొండ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగింది.ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఎంబిబిఎస్ సీటు వచ్చిన తాను అండగా ఉంటున్నట్లు వారి 5 సంవత్సరాల ఫీజు కట్టేందుకు బి ఎల్ ఆర్ ట్రస్టు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుంది అని ఆయన తెలిపారు.విద్యార్థిని అశ్విని మాట్లాడుతూ తనను ఆర్థికంగా ఆదుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, వంజరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులు.. ప్రభుత్వ ఉద్యోగులు

**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఇకపై ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలోని కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ.. బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ తర్వాత ఆర్టీసీ బిల్లును గవర్నర్ తమిళిసైకి పంపించారు. నెల రోజులుగా ఈ బిల్లుపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో ఆర్టీసీ బిల్లు అంశంపై న్యాయ పరిశీలన అనంతరం గవర్నర్ తమిళి సై సౌందరాజన్ గుడ్ న్యూస్ చెప్పారు. టీఎస్ ఆర్టీసీ విలీనం బిల్లుకు గురువారం గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు. రాష్ట్రప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నెలరోజుల తర్వాత.. గవర్నర్ తమిళిసై ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం తెలిపారు. గవర్నర్ న్యాయశాఖ పరిశీలన తర్వాత కొన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వ వివరణ ఇచ్చింది. ప్రభుత్వ వివరణపై సంతృప్తి వ్యక్తంచేసిన గవర్నర్ తమిళిసై.. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులను గుర్తించే బిల్లుకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందరాజన్ ఆర్టీసీ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులు మారనున్న నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులకు గవర్నర్ అభినందనలు తెలిపారు.కాగా.. ఆగస్టు 06వ తేదీన తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఆర్టీసీ కార్మికుల బాధలను, సంస్థను పరిగణలోకి తీసుకుని.. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. ఆర్టీసీ బిల్లు అసెంబ్లీ పెట్టే సమయంలో కూడా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇది జీఎస్‌గా ఆర్థిక శాఖకు సంబంధించిన బిల్లు కావడంతో సభలో పెట్టడ ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ టైంలో బిల్లులో అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పి అనుమతి ఇవ్వడంకు గవర్నర్ అంగీకరించలేదు. సభ ఆఖరి రోజు కూడా ఆమోదం లభించదేమో అని గ్రహించిన ఆర్టీసీ సిబ్బంది రాజ్‌భవన్ వద్ద ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిపించి గవర్నర్ తనకు ఉన్న అనుమానాలను వివరించారు. వాటిపై స్పందించిన ప్రభుత్వం ఫైనల్ కాపీలో అన్నింటికి పరిష్కారం లభించిందని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. వివరకు ఆఖరి నిమిషంలో సభ ముందుకు ఆర్టీసీ విలీనం బిల్లు వచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం కేసీఆర్.. గవర్నర్ తమిళిసై తెలిసీ తెలియక వివాదం చేశారని అన్నారు. ఆర్టీసీ ఆస్తులపై కన్నేశామని కొందరు ఆరోపణలు చేశారని, కానీ తాము ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇస్తామన్నారు. త్వరలో ఆర్టీసీ సేవలు విస్తరిస్తామని, యువ ఐఏఎస్‌లను నియమించి మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారని పని చేసిన కూడా ప్రభుత్వానికి బాధ్యత ఉంటుందని ఆర్టీసీ సంస్థను గాడిలో పెడతామని కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. ఇదిలాఉంటే.. ఆర్టీసీ విలీనం బిల్లును రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్పొరేషన్ ఆస్తులు యధాతథంగా ఉంటాయని తెలిపారు. అలాగే ఆర్టీసీ కార్మికుల బకాయిలను కూడా చెల్లిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్నటువంటి పీఆర్సీ ఇకనుంచి ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా.. ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం పట్ల ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఎట్టకేలకు గవర్నర్ ఆర్టీసీ విలీనం బిల్లుకు ఆమోదం తెలపడంతో దీనిపై ఇన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధత తొలగిపోయింది.

# వివాదంలో మాజీ డీజీపీ కొడుకు

**హైదరాబాద్ :** ఏపీ మాజీ డీజీపీ, ప్రస్తుత పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గౌతం సవాంగ్ కొడుకు హైదరాబాద్‌లో వీరంగం చేశాడని ప్రచారం జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10లోని జీరో పబ్ దగ్గర రెండు వర్గాల మధ్య గొడవ జరిగిందట. ఇందులో ఏపీ మాజీ డీజీపీ గౌతం సవాంగ్ కొడుకు డేవిడ్ సవాంగ్‌ది ఓ వర్గం. అర్థరాత్రి సమయంలో హంగామా జరిగింది. యువతి విషయంలో.. సిద్ధార్థ గ్యాంగ్‌తో డేవిడ్ సవాంగ్ గ్యాంగ్ గొడవపడినట్టు సమాచారం. ఈ ఉదయం డేవిడ్ సవాంగ్.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సిద్ధార్థ గ్యాంగ్‌పై ఫిర్యాదు చేశాడు. కాసేపట్లో.. సిద్ధార్థ, అతని గర్ల్‌ఫ్రెండ్ కూడా జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు రానున్నట్టు తెలుస్తోంది.. పోలీసులు... ఘటనా స్థలానికి వెళ్లి.. గొడవపై ఆరా తీశారు. అసలు ఏం జరిగిందనే వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాసేపట్లో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు సిద్ధార్థ, అతని గర్ల్ ఫ్రండ్ కూడా రానున్నట్టు సమాచారం.

ఒకప్పటి పోలీస్ బాస్ సుపుత్రుడు.. ఇలాంటి ఘటనల్లో ఇన్వాల్వ్ కావడం వివర్శలకు తావిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని... వారికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వొద్దని... పిల్లల ప్రతి కదలికను పేరంట్స్ గమనించాలంటూ చాలాసార్లు స్పీచ్‌లు ఇస్తుంటారు పోలీసు బాస్‌లు. కానీ.. వారి పిల్లల సంగతి ఏంటి..? వారు కూడా వారి పిల్లల విషయంలో ఇంతే జాగ్రత్తగా ఉంటున్నారా..? లేక... పక్కవారికి సూక్తులు చెప్పి... చేతులు దులుపుకుంటున్నారా..? మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ కుమారుడు పబ్‌లో గొడవ చేయడం... దాడి చేయడం వివాదాస్పదమవుతోంది. ఇలాంటి ఘటనలు బయటపడినప్పుడు... ప్రజల్లో ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతాయి. అసలేం జరిగిందంటేహైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీరో-40 పబ్‌కి రాత్రి డేవిడ్ సవాంగ్ బ్యాచ్, సిద్ధార్థ మాగ్నమ్ అనే యువకుడి బ్యాచ్ వేర్వేరుగా వెళ్లినట్టు పోలీసులు చెప్తున్నారు. డేవిడ్ సవాంగ్ ప్రియురాలు... కొంతకాలంగా అతనికి దూరంగా ఉంటోంది. ఇప్పుడు సిద్ధార్థతో డేటింగ్ చేస్తోందట. ఈ విషయంలో డేవిడ్ సవాంగ్, సిద్ధార్థ మధ్య చాలాసార్లు గొడవ జరిగినట్టు సమాచారం. రాత్రి జూబ్లీహిల్స్‌లోని జీరో-40 పబ్‌కు సిద్ధార్థ తన గర్ల్‌ఫ్రెండ్‌తో వెళ్లాడు.

డేవిడ్ సవాంగ్ కూడా అదే సమయంలో అదే పబ్‌కు వెళ్లాడు. డేవిడ్, సిద్ధార్థ ఒకరినొకరు ఎదురుపడటంతో.. మరోసారి గొడవ జరిగినట్టు తెలుస్తోంది. డేవిడ్ బ్యాచ్‌లో ఐదుగురు ఉండగా... సిద్ధార్థ బ్యాచ్‌లో ఆరుగురు ఉన్నారు. సిద్ధార్థ బ్యాచ్‌లో ఒక నైజీరియన్ కూడా ఉన్నాడని చెప్తున్నారు.ఈ రెండు గ్రూపుల మధ్య ఫైట్ జరిగినట్టు సమాచారం అందుతోంది. ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడ్డారు. పబ్‌లో జరిగిన ఈ గొడవ... బయటకు వచ్చిన తర్వాత ఎక్కువైందని తెలుస్తోంది. పబ్ బయట కూడా ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నారు. మద్యం మత్తులో విచక్షణా రహితంగా కొట్టుకున్నారని సమాచారం. ఈ ఘటనలో సిద్ధార్థకు తీవ్రగాయాలయ్యాయి. డేవిడ్ సవాంగ్‌కు కూడా గాయలు అయినట్టు ప్రచారం జరుగుతోంది. జీరో-40 పబ్ దగ్గర అర్ధరాత్రి ఈ గొడవ జరగగా... ఈరోజు ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన డేవిడ్ సవాంగ్... సిద్ధార్థ్ గ్యాంగ్‌పై ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

దీంతో ఈ విషయం వెలుగుచూసింది. పోలీసులు... ఘటనా స్థలానికి వెళ్లి.. గొడవపై ఆరా తీశారు. అసలు ఏం జరిగిందనే వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాసేపట్లో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు సిద్ధార్థ, అతని గర్ల్ ఫ్రండ్ కూడా రానున్నట్టు సమాచారం.ఒకప్పటి పోలీస్ బాస్ సుపుత్రుడు.. ఇలాంటి ఘటనల్లో ఇన్వాల్వ్ కావడం వివర్శలకు తావిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని... వారికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వొద్దని... పిల్లల ప్రతి కదలికను పేరంట్స్ గమనించాలంటూ చాలాసార్లు స్పీచ్‌లు ఇస్తుంటారు పోలీసు బాస్‌లు. కానీ.. వారి పిల్లల సంగతి ఏంటి..? వారు కూడా వారి పిల్లల విషయంలో ఇంతే జాగ్రత్తగా ఉంటున్నారా..? లేక... పక్కవారికి సూక్తులు చెప్పి... చేతులు దులుపుకుంటున్నారా..? మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ కుమారుడు పబ్‌లో గొడవ చేయడం... దాడి చేయడం వివాదాస్పదమవుతోంది. ఇలాంటి ఘటనలు బయటపడినప్పుడు... ప్రజల్లో ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతాయి.

# జాహ్నవి మృతి

**హైదరాబాద్ :** అమెరికాలోని సియాటెల్‌లో భారతీయ విద్యార్థిని కందుల జాహ్నవి మృతి సంచలనం సృష్టించింది. రోడ్డు దాటుతుండగా పోలీస్ ప్యాట్రోల్ వెహికిల్ ఢీకొట్టి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దీనిపై ఇద్దరు పోలీసులు జోక్ చేసుకోవడం...ఆ వీడియో బయటకు రావడం మరింత అలజడి రేపింది. ఈ ఘటనపై భారత్ సీరియస్ అయింది. శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయంతీవ్రంగా స్పందించింది. ఇది చాలా దారుణం అంటూ మండి పడింది. సియాటెల్‌లోని స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు వెల్లడించింది. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చొరవ చూపిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని ట్విటర్ అఫీషియల్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తామని హామీ ఇచ్చింది. "ఈ ఘటన చాలా దారుణం. సియాటెల్‌తో పాటు వాషింగ్టన్ స్టేట్‌లోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. పారదర్శకంగా విచారణ జరపాలని డిమాండ్ చేశాం. జాహ్నవి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పాం. కాన్సులేట్, ఎంబసీ అధికారులతో విచారణపై ఆరా తీస్తున్నాం"- కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, శాన్ ఫ్రాన్సిస్కో ఈ ఘటనపై తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా ట్విటర్‌లో స్పందించారు. ఈ ఘటన ఎంతో కలిచివేసిందని, బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌ని ఈ పోస్ట్‌లో ట్యాగ్ చేశారు.

# దుమారం రేపుతున్న లూథ్రా ట్వీట్

**విజయవాడ** చంద్రబాబు తరపున వాదిస్తున్న లాయర్ సిద్ధార్థ లూథ్రా వరుస ట్వీట్లు.. ఏపీ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. సూక్తులు వల్లిస్తూ.. ఆయన చేస్తున్న ట్వీట్లు రెచ్చగొట్టేలా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఆయన మరో ట్వీట్ చేశారు. ప్రపంచంలో తమకు ఎదురవుతున్న అవమానాలను, అపహాస్యాన్ని పట్టించుకోవద్దన్న.. స్వామి వివేకానంద వ్యాఖ్యలను ఆ ట్వీట్‌లో ప్రస్తావించారు. చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో సిద్ధార్థ లూథ్రా చేస్తున్న ట్వీట్ల వెనక అర్థం ఏంటి..? ఏ కారణంతో ఆయన అలాంటి సూక్తులు చెప్తున్నారు..? అన్నదానిపై చర్చ జరుగుతోంది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో చంద్రబాబు తరపున వాదిస్తున్నారు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు పాత్రే లేదని విజయవాడ ఏసీబీ కోర్టులో లూథ్రా వాదనలు వినిపించారు. కానీ, చంద్రబాబు పాత్ర ఉందన్న ప్రభుత్వ తరపు లాయర్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనతో కోర్టు ఏకీభవించింది. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో.. ఆయన్ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు సీఐడీ పోలీసులు. మూడు రోజులుగా చంద్రబాబు.. జైల్లోనే ఉన్నారు. దీంతో.. చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం, హోదా దృష్టిలో ఉంచుకుని... హౌస్ రిమాండ్ అయినా ఇవ్వాలని కోర్టులో ప్రయత్నించి విఫలయ్యారు లాయర్ సిద్ధార్థ లూథ్రా. ఇప్పుడు.. చంద్రబాబు బెయిల్ కోసం.. అటు ఏసీబీ కోర్టు, ఇటు హైకోర్టులోనూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నిన్న రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. ఆ తర్వాత... చంద్రబాబు కుటుంబసభ్యులతోనూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో... లూథ్రా చేస్తున్న వరుస ట్వీట్లు చర్చకు దారితీస్తున్నాయి. సూక్తులు వల్లిస్తూ... కొటేషన్లు పెడుతూ ఆయన చేస్తున్న ట్వీట్లకు అర్థాలు వెతుకుంటున్నారు టీడీపీ శ్రేణులు. నిన్న మధ్యాహ్నం లూథ్రా ఆసక్తికర ట్వీట్ చేశారు. అన్ని ప్రయత్నాలూ చేసినా న్యాయం కనుచూపుమేర కనిపించనప్పుడు కత్తి పట్టడమే సరైందని.. పోరాటమే శరణ్యం అంటూ.. సిక్కుల గురువు గురుగోవింద్ సింగ్ సూక్తి ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో లూథ్రా ఇలాంటి ట్వీట్ చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. లూథ్రా లాంటి సీనియర్ న్యాయవాది ఇలాంటి ట్వీట్ చేయడం టీడీపీ శ్రేణులను కొంత కలవరానికి గురిచేసింది. లూథ్రా ట్వీట్ ప్రకారం చంద్రబాబుకు ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశం లేదా? అనే అనుమానాలు టీడీపీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రాజకీయ వర్గాల్లోనూ ఆ ట్వీట్ హాట్ టాపిక్‌గా మారింది.నిన్నటి ట్వీట్‌పై చర్చ జరుగుతుండగానే... ఇవాళ ఉదయం మరో ట్వీట్ చేశారు లూథ్రా. ఈ ట్వీట్‌లో స్వామి వివేకానంద కర్మయోగంలో ఇలా అన్నాడు అంటూ రాసుకొచ్చారు. ప్రపంచంలో తమకు ఎదురవుతున్న అవమానాలను, అపహాస్యాన్ని పట్టించుకోకుండా మనిషి తన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. అలాగే... న్యాయం, ధర్మం కోసం నిలబడిన సిక్కు గురు చెప్పిన సూక్తులను అర్థం చేసుకోనివారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఎందుకు అలా ట్వీట్లు చేస్తున్నారు..? ఆ ట్వీట్ల వెనుక ఉన్న అర్థం ఏంటి..? అన్న దానిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. మరోవైపు.. టీడీపీ శ్రేణులను ఆయన రెచ్చగొడుతున్నారన్న వాదన కూడా వినిపిస్తోంది.

## శ్రీదశ మహా విద్యా గణపతిగా
# ఖైరతాబాద్ గణేశుడు

**హైదరాబాద్ :** వినాయక చవితి వేడుకలు సెప్టెంబర్ 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని చోట్ల గణేష్ నవరాత్రులకు సర్వం సిద్ధమవుతోంది. అయితే, వినయక చవితి అనగానే మనకు గుర్తొచ్చేది ఖైరతాబాద్ గణనాథుడు.. దేశ వ్యాప్తంగా హైదరాబాద్ లోని ఖైరతాబాద్ గణేషుడికి అంతటి ప్రత్యేకమైన స్థానం ఉంది. నవరాత్రుల్లో ఖైరతాబాద్ గణనాథుడిని లక్షలాది మంది దర్శించుకుని.. మొక్కులు తీర్చుకుంటారు. ఈ తొమ్మిది రోజులు కూడా ఖైరతాబాద్ గణేష్ మండపం.. తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలువనుంది. అయితే, ఈ సారి ఖైరతాబాద్ గణనాథుడు శ్రీదశ మహా విద్యా గణపతిగా దర్శనమివ్వనున్నాడు. ఈ గణనాథుడి విగ్రహ తయారీ ఇప్పటికే పూర్తయిందని.. గణేష్ ఉత్సవానికి సర్వం సిద్ధమైనట్లు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ వెల్లడించారు. సెప్టెంబర్ 18 వినాయక చవితి రోజున పూజలు ఘనంగా ప్రారంభమవుతాయని.. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా దాదాపు పూర్తయినట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈసారి ఖైరతాబాద్ గణేషుడు 63 ఎత్తులో.. 22 అడుగుల వెడల్పుతో రూపుదిద్దుకున్నాడు. గతేడాది 58 అడుగుల ఎత్తులో గణనాథుడు దర్శనమిచ్చాడు. ఇది గత సంవత్సరం కంటే 13 అడుగులు ఎక్కువ.. అయితే, ఈసారి పర్యవరణాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తిగా మట్టితో విఘ్నేశ్వరుడిని తయారు చేశారు. ప్రస్తుతం గణనాథుడి విగ్రహానికి తుది మెరుగులు పూర్తికాగా.. చిన్న చిన్న పనులను పూర్తిచేస్తున్నారు. ఇదిలా ఉండగా, మూడు నెలల నుంచే గణేష్ విగ్రహ పనులు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి పనులు వేగంగా జరుగుతున్నాయి. గణేష్ చతుర్థి సెప్టెంబర్ 18న, విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేయనున్నారు. ఈ సారి కూడా గతేడాది మాదిరిగానే 900ల కేజీలకు పైగా గణానాథుడి లడ్డూ ఉండొచ్చని పేర్కొంటున్నారు. దీనికి సంబంధించి ఆర్డర్ కూడా ఇప్పటికే ఇచ్చారు.గతేడాది మాదిరిగానే.. ఈ సంవత్సరం కూడా మట్టితో విగ్రహం తయారు చేశారు. సుమారు 150 మంది వ్యక్తులు మూడు షిఫ్టులలో పనిచేసి విగ్రహాన్ని నిర్మాణాన్ని పూర్తిచేశారు. విగ్రహాల తయారీలో 30 ఏళ్ల పాటు అనుభవజ్ఞులైన సుప్రసిద్ధ విగ్రహ కళాకారులు చెన్నైకి చెందిన రాజేంద్రన్, ఒడిశాకు చెందిన మట్టి కళాకారుడు జోగారావు దీనిని రూపొందించారు. కాకినాడ సత్య ఆర్ట్స్‌కు చెందిన కలర్ ఆర్టిస్టులు రంగులతో తీర్చిదిద్దారు.విగ్రహం బరువు 45-50 టన్నుల వరకు ఉంటుందని అంచనా. ఫ్రేమ్ కోసం ఇప్పటివరకు 22 టన్నుల ఉక్కును ఉపయోగించగా, రాజస్థాన్ నుంచి 40,000 కిలోల మట్టిని తీసుకువచ్చారు. ఇంకా ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు నుంచి 40 కిలోల జ్యూట్ పౌడర్ 1000 బస్తాలు, యాదాద్రి నుంచి వరి పొట్టు సేకరించారు. అయితే, వర్షం కారణంగా పనులు కొంత ఆలస్యం అయ్యాయి. విగ్రహ తయారీ పనులు ముగియడంతో.. వినాయక చవితి నాటి నుంచి నిత్యపూజలు ప్రారంభం కానున్నట్లు ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ తెలిపింది ఖైరతాబాద్‌లో ఎప్పటి నుంచి లంబోదరుడి విగ్రహాన్ని ప్రతిష్టిస్తూ వస్తున్నారు. గత 69 ఏళ్లుగా ఖైరతాబాద్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రుల్లో ఘనంగా పూజలు చేస్తున్నారు. వచ్చే ఏడాది ఇది 70 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ వెల్లడించింది.

# కిషన్ రెడ్డికి నిమ్మరసం ఇచ్చిన జవదేకర్

**హైదరాబాద్ :**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 24 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రకాశ్ జవదేకర్.. కిషన్ రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కిషన్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇప్పటికే వివిధ సందర్భాల్లో బీజేపీ సత్తాను కేసీఆర్ కు చూపించామన్నారు. కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపించే కార్యక్రమాలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన ఉపవాస దీక్షను పోలీసులు నిన్న భగ్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 ఏళ్లుగా ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువతకు అన్యాయం జరిగిందంటూ కిషన్ రెడ్డి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 24గంటల దీక్షను బుధవారం ఉదయం చేపట్టారు. అయితే ఆయన దీక్షకు సాయంత్రం 6 గంటల వరకే పర్మిషన్ ఉందంటూ పోలీసులు కిషన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో నేతలు, కార్యకర్తలు పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.కిషన్ రెడ్డి మాత్రం తాను గురువారం ఉదయం 6 గంటల వరకు ఉపవాస దీక్ష కొనసాగిస్తానని చెప్పారు. తన దీక్ష భగ్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పోలీసులను కిషన్ రెడ్డి హెచ్చరించారు. శాంతియుతంగా దీక్ష చేపడితే ప్రభుత్వం కుట్ర పూరితంగా తనను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. పోలీసులకు వ్యతిరేకంగా బీజేపీ నేతలు నినాదాలు చేస్తుంటే, ఉద్రిక్తతల నడుమ పోలీసులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

కిషన్ రెడ్డిని దీక్షా శిబిరం నుంచి లాగి పడేసిన పోలీసులు.. అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. బీజేపీ కార్యకర్తల్ని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరుద్యోగుల సమస్యపై శాంతియుతంగా దీక్ష చేస్తే అరెస్ట్ చేయడం దారుణం అన్నారు కిషన్ రెడ్డి. పోలీసులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కుట్రపూరితంగా తన దీక్షను భగ్నం చేసే ప్రయత్నం చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇందిరా పార్క్ లో దీక్షా శిబిరం నుంచి కిషన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి ఆయనను తరలించారు. అక్కడే ఇవాళ దీక్ష విరమించారు.

# హిందీపై స్టాలిన్ విసుర్లు

**చెన్నై :** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఎంత వివాదాస్పదమయ్యాయో తెలిసిందే. ఇప్పటికీ ఈ వివాదం కొనసాగుతూనే ఉంది. అప్పటి నుంచి ఉదయనిధిని టార్గెట్ చేస్తూ బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. అయితే...హిందీ దినోత్సవం సందర్భంగా కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన ట్వీట్‌పైనా ఉదయనిధి తీవ్రంగా స్పందించడం మరో వివాదానికి తెర తీసింది. దేశంలోని అన్ని భాషల్ని ఏకం చేసేది హిందీ అని, స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి ఇప్పటి వరకూ దేశ అభివృద్ధిలో హిందీ పాత్ర కీలకం అని ట్వీట్ చేశారు అమిత్ షా. అధికార భాష అయిన హిందీతో పాటు అన్ని భాషల్నీ కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

దీనిపైనే ఉదయనిధి స్టాలిన్ మండి పడ్డారు. ట్విటర్‌లో తమిళంలో సుదీర్ఘమైన పోస్ట్ చేశారు. అన్ని భాషల్ని హిందీ ఎలా కలుపుతుందని, బలవంతంగా ఆ భాషను రుద్దడం ఆపేయాలని తేల్చి చెప్పారు. హిందీ మాత్రమే గొప్పదనే భావజాలం నుంచి బీజేపీ బయటపడాలని అన్నారు. హిందీ చదివితేనే అభివృద్ధి చెందొచ్చు అనే అర్థం వచ్చేలా మాట్లాడడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. "హిందీ దేశ ప్రజల్ని ఏకం చేస్తుందని, స్థానిక భాషల్ని బలోపేతం చేస్తుందని అమిత్‌షా చెప్పడమేంటి..? ఎప్పటిలాగే ఆయన మరోసారి హిందీపైన తనకున్న ప్రేమని చాటుకున్నారు. హిందీ చదివితే కానీ గొప్పవాళ్లం కాలేవన్న అర్థంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేంటి..? తమిళనాడులో తమిళం మాట్లాడతారు, కేరళలో మలయాళం మాట్లాడతారు. మరి ఈ రెండు రాష్ట్రాలను హిందీ ఎలా కలుపుతుంది..? సాధికారత ఎలా సాధిస్తారు..? కేవలం నాలుగైదు రాష్ట్రాల్లో మాట్లాడే హిందీ భాష...మొత్తం దేశ ప్రజల్ని ఒకటి చేస్తుందని చెప్పడం వింతగా ఉంది.

# అరెస్ట్ అక్రమమే

**హైదరాబాద్ :** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కేసులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ వ్యవహారం తాలుకూ ప్రకంపనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 14 రోజుల రిమాండ్‌లో భాగంగా చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే పలు రాజకీయ పార్టీలు, నేతలు చంద్రబాబుకు మద్దతు నిలుస్తున్నారు. చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేసిందంటూ బహిరంగానే చెబుతున్నారు. తాజాగా ఇదే విషయమై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సైతం స్పందించారు. చంద్రబాబు పట్ల కక్షపూర్తిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని బండి ప్రశ్నించారు. ఏదైనా ఉంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ ఇలా చేయడం వల్ల వైసీపీ వాళ్ల గోతిలో వాళ్లే పడ్డారనన్నారు. మరి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఎట్టకేలకు దొరికిన మహిళా ఆచూకీ

**హైదరాబాద్ :** భర్తతో సహా తల్లిదండ్రులను వదిలేసిందో వెళ్లేసి వెళ్లిపోయింది ఓ మహిళ. తన ఊరు, పేరు, మతం మార్చుకొని మరో వ్యక్తిని పెళ్లి చేసుకొని జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలోనే ఆమెను పోలీసులు సాయంతో గుర్తించారు. వాస్తవానికి ఆమె తల్లిదండ్రులు ధనవంతులు. ఆస్తి ఉన్న వ్యక్తినే చూసి వివాహం కూడా చేశారు. కానీ ఆమెకు నచ్చిన జీవితం అక్కడ కనిపించలేదు. తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. అవి తట్టుకోలేని ఆ మహిళ రెండు సార్లు ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లింది. కానీ మళ్లీ ఇంటికి తిరిగొచ్చింది. కానీ మూడోసారి మళ్లీ గొడవ జరిగింది. ఇక ఉపేక్షించలేక తన ఫోన్ ఇంట్లోనే పెట్టి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆధారాలన్నింటినీ మార్చేసుకుంది. అసలు తనెక్కడుందో అన్న విషయం ఎవరికీ తెలియకుండా పోయింది. చివరికి ఆమెను వెతుకుతూ వెళ్లినటువంటి పోలీసులు.. చివరికి ఆధార్ సాయంతో ఆమెను గుర్తించారు.అసలేం జరిగిందంటే..? ఓ ధనిక కుటుంబానికి చెందిన 36 ఏళ్ల వివాహిత.. 2018 జూన్ 29వ తేదీన నగరంలోని హుమాయున్ నగర్‌లో కనిపించకుండా పోయింది. ఐదేళ్ల క్రితం అదృశ్యం అయిన ఈ మహిళ.. తన కుటుంబీకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇంట్లోంచి వెళ్లింది. అంతేకాదు తన మొబైల్ ఫోన్?ను కూడా ఇంట్లోనే పెట్టేసి వెళ్లిపోయింది. అయితే పెళ్లి అయినప్పటి నుంచి ఆమెకు భర్తతో మనస్పర్థలు రావడం మొదలయ్యాయి. 2014, 2015 లో కూడా ఆమె ఇలానే ఇంట్లోంచి దూరంగా వెళ్లిపోయింది. కానీ ఆ తర్వాత మళ్లీ ఇంటికి వచ్చేసింది. కానీ 2018లో భర్త వేధించడాని.. దానివల్లే ఆమె అదృశ్యమైనట్లు ఆమె తండ్రి వరకట్న వేధింపుల కింద కేసు పెట్టారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ మొదలుపెట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఆమె కావాలనే ఇంట్లో నుంచి వెళ్లినట్లుగా గుర్తించారు. అయితే 2019 లో ఆ మహిళ తండ్రి హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దీంతో మహిళల భద్రతా విభాగం అలాగే మానవ అక్రమ రవాణా విభాగం నుంచి సాయం కోరాలంటూ పోలీసులను ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలోనే దర్యాప్తు చేపిట్టిన మహిళా భద్రతా విభాగం ఎస్ఐ.. సదరు మహిళ క్యాబ్ బుక్ చేసుకోవడానికి మరో మొబైల్ ఫోన్ వినియోగించినట్లు గుర్తించారు. అంతేకాకుండా క్యాబ్ కంపెనీ నుంచి ఆమె వాయిస్ రికార్డింగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. చివరికి ఆమె పుణేకి వెళ్లిన్లు గుర్తించారు. అయితే ఆ తర్వాత ఆమె తన ఫోన్ అమ్మేసినట్లు పోలీసులకు తెలిసింది. ఇక ఆ తర్వాత నుంచి ఈ కేసు కష్టతరంగా మారిపోయింది. చాలా రోజుల వరకు ఆ కేసు అలాగే ఉండిపోయింది. కానీ ఆమె ఆధార్ కార్డు గత నెలలో అప్‌డేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఆమెకోసం మళ్లీ వెతుకులాట ప్రారంభించారు. అయితే అప్‌డేట్ చేసిన ఆ ఆధార్ కార్డులో.. ఊరు, పేరు సహా మతం, భర్త పేరు ఇలా వీటికి సంబంధించిన వివరాలను మార్తేశారు. దీంతో ఆమె బ్యాంకు వివరాలను తెలుసుకొని.. సోషల్ మీడియా అకౌంట్‌ను గుర్తించారు. ఆమె గోవాలో ఉన్నట్లు తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు తీసుకురాగా.. ఆ మహిళ తనకు తానుగా ఉండాలనుకొని వెళ్లిపోయినట్లు కోర్టులో తెలిపింది. ఇప్పుడు సంతోషంగా ఉన్నానంటూ చెప్పింది.

# ప్యాకేజీ స్టార్ అంటూ వైసీపీ విసుర్లు

**విజయవాడ :** లఏపీలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం టీడీపీ - జనసేన కలిసి పోటీ చేస్తాయని పవన్ కల్యాణ్ ప్రకటించగానే, వైఎస్ఆర్ సీపీ కౌంటర్లు మొదలుపెట్టింది. పవన్ కల్యాణ్ చంద్రబాబును పలకరించడానికి రాజమండ్రి జైలుకు వెళ్లగానే ఇద్దరి మధ్య ప్యాకేజ్ బంధం బయటపడిందని వైఎస్ఆర్ సీపీ ఆరోపించింది. "నువ్వు రాజమండ్రి సెంట్రల్ జైల్‌కి వెళ్ళింది టీడీపీతో పొత్తును ఖాయం చేసుకునేందుకని ప్రజలకు పూర్తిగా అర్థం అయింది పవన్ కల్యాణ్. ఇన్నాళ్ళూ నీ మీద నమ్మకం పెట్టుకున్న అభిమానులకు, కాస్తో కూస్తో నిన్ను నమ్మిన వాళ్ళకు ఈరోజుతో భ్రమలు తొలగించేశావు. ఇక ఇది పొత్తులకి, ప్రజలకి మధ్య జరుగుతున్న యుద్ధం. ఇక మిమ్మల్ని మూకుమ్మడిగా ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టడానికి ప్రజలంతా సిద్ధం" అని వైఎస్ఆర్ సీపీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ వెంటనే వరుసగా వైఎస్ఆర్ సీపీ నేతలు పవన్ కల్యాణ్ పై తమ కౌంటర్లు మొదలుపెట్టారు. "స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డాడు. కోట్లాది రూపాయల ప్రజాధనం తన సొంత కంపెనీల్లోకి జమ చేసుకున్నారని విచారణలో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. అందుకే చంద్రబాబుని అరెస్ట్ చేశారు. చంద్రబాబు హయాంలో వంగవీటి రంగాని నడిరోడ్డుపై చంపినప్పుడు, ముద్రగడ పద్మనాభంని అరెస్ట్ చేసినప్పుడు ఈ రాష్ట్రంలో కాపుల మనోభావాలు దెబ్బతిన్నాయి. అదే చంద్రబాబుకి ఇప్పుడు మద్దతిస్తూ ప్రెస్ మీట్ పెట్టి మరీ పొగుడుతుంటే మాకు సిగ్గుగా ఉంది" అని ఎంపీ మోపిదేవి వెంకటరమణ, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు విమర్శించారు."పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని పెట్టిందే చంద్రబాబు నాయుడికి మద్దతు ఇవ్వడానికి అని ఓపెన్‌గా చెప్పేశాడు. తన జీవితాంతం చంద్రబాబుకి ఊడిగం చేస్తానని కూడా క్లారిటీ ఇచ్చేశాడు. ఇప్పుడు జన సైనికులు, వీర మహిళలు కూడా పవన్ కల్యాణ్ తరహాలోనే చంద్రబాబుకి ఊడిగం చేయాలా వద్దా అనేది ఆలోచించుకోవాలి" అని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎద్దేవా చేశారు.మంత్రి అంబటి రాంబాబు స్పందిస్తూ.. పవన్ కల్యాణ్ చంద్రబాబు దగ్గరికి వెళ్లి పరామర్శించడం, ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిలా లేదు? అని అన్నారు. పొత్తులపై నిర్ణయం తీసుకున్నాను అంటే.. నమ్మే పిచ్చోళ్లు ఎవరూ లేరు కల్యాణ్ బాబు. పవన్ కల్యాణ్ చంద్రబాబుతో ఎప్పుడో ములాఖత్ అయ్యారు, ఇప్పుడు కొత్తగా జరిగేది ఏముందని అన్నారు.

## విశాఖ కొత్త సీపీగా
# రవిశంకర్ అయ్యనార్

**విశాఖపట్నం** విశాఖ కొత్తసీపిగా తొలి సారి అదనపు డీజీపీ స్థాయి కలిగిన సీనియర్ అధికారి డాక్టర్ రవి శంకర్ అయ్యన్నార్ నియమితులయ్యా రు.

ఇప్పటి వరకూ సీపీగా ఐజీ స్థాయి అధికారులనే నియమిస్తూ వచ్చింది ప్రభుత్వం.అయితే ఈ సారి విశాఖకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా డీజీపీ స్థాయి కలిగిన సీని యర్ అధికారి డాక్టర్ రవిశంకర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఆయన సీపీ కార్యాలయంలో అధికారకంగా పదవీభాధ్యతలు చేపట్టారు.

ప్రజాప్రశ్న



# మీడియాపై ఇండియా కూటమి ఆంక్షలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిపై పోరాటాన్ని మరింత ముమ్మరం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చిన ఇండియా కూటమి తమకు వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియాపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసే టీవీ ఛానళ్లు, యాంకర్లు, టీవీ షోలపై బహిష్కరణ వేటు వేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలోనే ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన అధికార ప్రతినిధులు ఎవరూ కొన్ని మీడియా సంస్థల్లో డిబేట్లు, చర్చల్లో పాల్గొనకూడదని నిర్ణయి తీసుకున్నారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియా సంస్థలు, వ్యక్తులపై నిషేధం విధించేందుకు ఇండియా కూటమి సమన్వయ కమిటీకి చెందిన ఒక సబ్ కమిటీ చర్యలు చేపడుతుందని బుధవారం ఢిల్లీలోని శరద్ పవార్ నివాసంలో నిర్వహించిన భేటీ తర్వాత ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. ఈ కో ఆర్డినేషన్ కమిటీలోని సబ్ కమిటీ దేశంలోని ఏ ఏ ఛానళ్లు, యాంకర్లు, షోలపై నిషేధం విధించాలనే జాబితాను త్వరలోనే సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మీడియాలోని ఒక వర్గం దేశంలోని విపక్ష పార్టీలపై పదే పదే అబద్ధపు ప్రచారాలు, వార్తలు ప్రసారం చేస్తున్నాయని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రకు కొన్ని మీడియా సంస్థలు తక్కువ కవరేజీ ఇచ్చినట్లు కాంగ్రెస్ విమర్శలు చేసింది. కొన్ని మీడియా ఛానళ్ల కవరేజీ లేకున్నా ప్రజలు, సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభించిందని కాంగ్రెస్ వెల్లడించింది.దేశంలోని పలు ప్రధాన మీడియా సంస్థలు కావాలనే భారత్ జోడో యాత్రను పట్టించుకోలేదని రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోట్ తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్ర మోదీకి, బీజేపీకి మద్దతు తెలుపుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వార్తలను ప్రసారం చేయలేదని ఆరోపించారు. ఒక నెల రోజుల పాటు మీడియా సంస్థల్లోని టీవీ షోల్లో జరిగే డిబేట్లకు తమ అధికార ప్రతినిధులను పంపకూడదని నిర్ణయించినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సూర్జేవాలా ట్విటర్ వేదికగా వెల్లడించారు. మీడియా ఛానెల్లు, ఎడిటర్‌లు వారి కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రతినిధులను ఉంచవద్దని కోరుతున్నట్లు ట్వీట్ చేశారు. అయితే గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ మీడియాపై ఆంక్షలు విధించింది. 2019 లో కూడా నెల రోజులపాటు టీవీ డిబేట్లకు తమ ప్రతినిధులు వెళ్లకుండా నిషేధం విధించింది.

## నెలరోజుల్లో ఏం జరిగింది.?

ప్రగతిభవన్, రాజ్‌భవన్ మధ్య దూరం పెరిగింది. ప్రొటోకాల్ విషయంతోపాటు అనేక అంశాల్లో కేసీఆర్ సర్కార్ గవర్నర్‌తో విభేదించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్‌పై ఆరోపణలు కూడా చేశారు. గవర్నర్ కూడా కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను తప్పు పట్టారు. లోపాలను ఎత్తి చూపారు. ఇదిలా ఉండగా ఒక్కసారిగా అటు సీఎం కేసీఆర్, ఇటు గవర్నర్‌లో ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రిపదవి ఇవ్వడంతో ఆయన ప్రమాణ స్వీకారం కోసం కేసీఆర్ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా గవర్నర్‌తో అరగంటపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలతో ప్రగతిభవన్ రాజ్‌భవన్ మధ్య గ్యాప్ తగ్గిపోయింది.

### కొత్త సెక్రటరీకి

సమావేశం జరిగిన రెండు రోజులకే కేసీఆర్ గవర్నర్ తమిళిసైని కొత్త సెక్రటేరియేట్ ఆవరణలో నిర్మించిన ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. గవర్నర్ వేడుకలకు హాజరయ్యారు. ప్రారంభోత్సవాల అనంతరం కేసీఆర్ దగ్గరుండి గవర్నర్‌కు కొత్త సెక్రటేరియేట్‌ను చూపించారు. నూతన భవనంలోని ప్రత్యేకతలను వివరించారు.

### పెండిగ్ బిల్లులు క్లియర్

ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన బిల్లుల ఆమోదంలో బెట్టు చేసిన గవర్నర్ కేసీఆర్‌తో సమావేశం సెక్రెటేరియేట్‌కు వెళ్లిన తర్వాత పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై దృష్టిపెట్టారు. దీంతో గవర్నర్ కేసీఆర్ మధ్య సయోధ్య కుదిరిందా ఎన్నికల వేళ గవర్నర్‌తో విభేదాలు మంచిది కాదన్న అభిప్రాయానికి కేసీఆర్ వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. అదే సమయంలో గవర్నర్ కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గారా అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సనాతన ధర్మాన్ని “ఇండియా” అంతం చేయాలనుకుంటోంది

తీవ్రంగా ఖండించగా తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి బహిరంగంగా సనాతన ధర్మంపై మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్ష కూటమి ఇండియాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మాన్ని ఇండియా కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. దేశాన్ని మళ్లీ వెయ్యేళ్ల క్రితం ఉన్న బానిసత్వంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మరికొన్ని రోజుల్లో మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ గురువారం ఆ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్ష కూటమిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల ముంబైలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు అహంకార కూటమి (ఘమండియా కూటమి )ని ఎలా నడపాలని వ్యూహాలు రచించారని మండిపడ్డారు. భారత దేశ సంస్కృతిపై దాడి చేయడం కోసం ఒక రహస్య ఎజెండాను నిర్ణయించుకున్నారని విమర్శలు గుప్పించారు.

భారతీయుల సంస్కృతి, విశ్వాసాలపై దాడి చేయాలని వేల ఏళ్లుగా దేశాన్ని ఏకం చేసిన ఆలోచనలు, విలువలు, సంప్రదాయాలను అంతం చేయాలని నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ ఆరోపణలు చేశారు.దేశ కోసం ప్రాణాలు అర్పించిన వారు, సనాతన సంస్కృతికి మధ్య సంబంధాన్ని వివరించిన ప్రధాని దేవి అహల్యాబాయి హోల్కర్ వంటి వారికి ఎంతో స్ఫూర్తిని ఇచ్చిన సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను అంతం చేయాలని అహంకార కూటమి నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. సనాతన ధర్మం ఇచ్చిన బలంతో ఝాన్సీ లక్ష్మీబాయి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఆమె తన ఝాన్సీ రాజ్యాన్ని వదులుకోనని చెప్పినట్లు ప్రధాని గుర్తు చేశారు. మరోవైపు సనాతన ధర్మం తన జీవితానికి ఎంతో అవసరమని మహాత్మాగాంధీ చెప్పారని తాను రాముడి నుంచి స్ఫూర్తి పొందానని చెప్పినట్లు తెలిపారు. అందుకే ఆయన కన్నుమూసే సమయంలో హే రామ్ అన్నారని వెల్లడించారు. స్వామి వివేకానంద, లోకమాన్య తిలక్ కూడా సనాతన స్ఫూర్తితో జీవించారని పేర్కొన్నారు. అందుకే వారు బ్రిటీష్ పాలకుల చేత ఉరితీయబడిన సమయంలో మళ్లీ భారత మాతలో పుట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పడానికి సనాతన ధర్మమే వారికి ప్రేరణను ఇచ్చిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

# మాదాపూర్ డ్రగ్స్ కేసులో హీరో నవదీప్.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గతంలో తెలుగు రాష్ట్రాల్లో టాలీవుడ్ డ్రగ్స్ కేసు సంచలనం కాగా ఇప్పుడు మరోసారి మాదాపూర్ డ్రగ్స్ కేసు ప్రకంపనలు సృష్టిస్తుంది. అయితే ఈ మాదాపూర్ డ్రగ్స్ కేసుకు సంబంధించి సంచలన విషయాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్ వ్యవహారంలో ఇప్పటికే కీలక ఆరోపణలు ఎదుర్కొన్న హీరో నవదీప్ పేరు మరోసారి తెరమీదికి వచ్చింది. నవదీప్ డ్రగ్స్ వ్యవహారంలో కస్టమర్‌గా ఉన్నాడని సీవీ ఆనంద్ తెలిపారు. నవదీప్ డ్రగ్స్ తీసుకున్నట్టుగా అనుమానం వ్యక్తం చేశారు.

అయితే నవదీప్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడన్నారు. అయితే నవదీప్ తన ఫ్రెండ్ రాంచంద్ ద్వారానే డ్రగ్స్ కొన్నట్టుగా తేలిందని సీపీ తెలిపారు. కాగా రాంచంద్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. కాగా ఈ కేసులో దేవరకొండ సురేష్‌ను అరెస్ట్ చేయగా షాడో ప్రొడ్యూసర్ రవి ఉప్పలపాటి కూడా పరారీలో ఉన్నట్టుగా సీపీ తెలిపారు. అయితే వాళ్లు ప్రస్తుతం కన్స్యూమర్లుగా ఉన్నట్టు తమకు తెలిసిందని అందుకు సంబంధించిన ఆధారాలు సేకరించే పనిలో ఉన్నట్టు సీపీ చెప్పుకొచ్చారు.కాగా గతంలోనూ టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నవదీప్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఎక్సైజ్, ఈడీ విచారణలకు కూడా నవదీప్ హాజరైన విషయం తెలిసిందే.

ఇప్పుడు మరోసారి ఆయన పేరును సీపీ వెల్లడించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇక ఈ డ్రగ్స్ విషయంలో తాను కస్టమర్‌గా ఉన్నట్టు మీడియాలో వార్తలు వస్తుండటం గమనించిన నవదీప్ వాటిపై స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని హైదరాబాద్‌లోనే ఉన్నట్టు తెలిపారు. డ్రగ్స్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ నవదీప్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇదిలా ఉంటే టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అయిన బేబీ సినిమా మీద కూడా సీపీ సీవీ ఆనందన్ సీరియస్ అయ్యారు. ఆ సినిమాలోని కొన్ని సన్నివేశాలు డ్రగ్స్‌ను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. బేబీ టీంకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. సినిమాలు తీసేటప్పుడు సమాజం విషయంలో ఎలాంటి ప్రభావం పడుతుందన్న విషయంపై కూడా ఆలోచించాలని సూచించారు. ఇలాంటి సన్నివేశాలు తీస్తే మాత్రం ఉపేక్షించమంటూ హెచ్చరికలు జారీ చేశారు సీపీ సీవీ ఆనంద్.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు ఈడీ నోటీసులు

ఈ కేసులో నిందితుడుగా ఉన్న అరుణ్ పిళ్లై అప్రూవర్‌గా మారిన తర్వాత కవితను మరోసారి విచారణకు పిలవడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే తాను కవితకు బినామీ అని గతంలో అరుణ్ రామచంద్ర పిళ్లై ఈడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చిన సంగతి తెలిసిందే.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఇప్పటికే పలువురిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తోంది. శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస్ రెడ్డి, మాగుంట రాఘవ, దినేష్ ఆరోరా, రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారారు. దీంతో ఈడీ కవితకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత విచారణ కీలకంగా మారనుంది. ఇప్పటికే కవిత ఓసారి ఈడీ విచారణకు వెళ్లి వచ్చారు. ఈ ఏడాది మార్చి 16, 20, 21 తేదీల్లో మూడు రోజులు కవితను ఈడీ అధికారులు రోజంతా విచారించారు. అప్పట్లో ఉదయం ఈడీ ఆఫీసుకు వెళ్లిన కవిత రాత్రి వరకు ఈడీ ఆఫీసులోనే ఉన్నారు. ఆమె ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. తనను విచారించే విధానంపై ఆమె సుప్రీం కోర్టుకు సైతం వెళ్లారు.అప్పట్లోనే కవిత అరెస్టు కాబోతున్నారని ప్రచారం జరగ్గా ఆ తర్వాత ఈ కేసు చల్లబడింది. తాజాగా తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతుండటం, ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కవితకు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేయటం రాజకీయంగా తీవ్ర కలకలం రేపుతోంది.

### విచారణకు వెళ్లడం లేదు

ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ ఎదుట హాజరవడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంను ఏడాదిగా సాగదీస్తున్నారని ఇంకా ఎంత కాలం అని ఆమె ప్రశ్నించారు. ఈడీ నోటీసులు అందిన మాటనిజమేనని కానీ వాటి గురించి తన లీగల్ టీం చూసుకుంటుందన్నారు. ఇది రాజకీయకక్షతో వచ్చిందేనని ఏడాది నుంచి టీవీ సీరియల్ మాదిరిగా నడిపిస్తున్నారని కవిత వ్యాఖ్యానించారు. ఈడీ నోటీసులపై తమ పార్టీ లీగల్ సెల్ వాటిని పరిశీలిస్తోందని న్యాయ నిపుణుల సలహాను అనుసరించి నిర్ణయం తీసుకుంటానని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల సమయం కావడంతో కొత్త ఎపిసోడ్ రిలీజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇది రాజకీయ ప్రేరేపిత కేసని మొదటి నుంచి చెబుతూనే వున్నామని కవిత స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్ గా మారి ఈడీకి స్టేట్ మెంట్ ఇచ్చారు. ఈ ఆరుణ్ రామచంద్ర పిళ్లైను కవిత బినామీగా ఈడీ చెబుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో వరుసగా ఒకరి తర్వాత ఒకరు అప్రూవర్లుగా మారారు. ముఖ్యంగా సౌత్ లాబీలో సీబీఐ, ఈడీ గుర్తించిన నిందితుల్లో ఒక్క కల్వకుంట్ల కవిత తప్ప దాదాపుగా అందరూ అప్రూవర్లు అయ్యారు. అంటే ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా మిగిలారు. అరుణ్ రామచంద్ర పిళ్లై కూడా అప్రూవర్ గా మారారు. ఈడీకి వాంగ్మూలం ఇచ్చారు. ఈయన కవిత తరపున బినామీగా వ్యవహరంచారని ఈడీ చెబుతోంది. ఆయన కూడా గతంలో తాను కవిత బినామీనేనని అంగీకరంచారు. తర్వాత తన వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకుంటానన్నారు. మళ్లీ ఇప్పుడు పూర్తిగా మనసు మార్చుకుని అప్రూవర్ గా మారారు. కవిత మద్యం బినామీ వ్యాపారం మొత్తం పిళ్లై పేరు మీదుగా సాగిందని ఈడీ, సీబీఐ చెబుతున్నాయి. ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, శరత్ చంద్రారెడ్డి కూడా అప్రూవర్లు అయ్యారు. వారిద్దరూ సౌత్ లాబీ నుంచి కీలకం. ఇక కవిత ఆడిటర్ గా పని చేసిన బుచ్చిబాబు కూడా అప్రూవర్ అయ్యారని చెబుతున్నారు. ఆయన దగ్గర నుంచి ఇటీవల స్టేట్ మెంట్లు కూడా మళ్లీ తీసుకున్నారు. ఇక సౌత్ లాబీలో మిగిలింది కవిత మాత్రమే. ఇప్పుడు విచారణకు పిలవడంతో ఎలాంటి పరిణామాలు ఉంటాయన్న చర్చ జరుగుతోంది.

# టీడీపీ - జనసేన పొత్తు కరారు

కూడా చెప్పాను పాజిటివ్ నిర్ణయం తీసుకుంటారని భావించాను అన్నారు. సమిష్టిగా ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలంటే అందరం కలిసి పోటీ చేయాలనేది తన భావన అని వివరించారు. ఈ దుష్ట పాలనను ప్రజలు తీసుకోలేరని తాను రోడ్డుపైకి రావడానికి, తెలంగాణ సరిహద్దులో తనను 2వేలమందితో అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇక సామాన్యుల్ని బతకనిస్తారా జనసేన నేతలు, కార్యకర్తలు ఈ పరిస్థితుల్ని చెప్పాను అన్నారు. తాను ప్రధానిని కలిసిన ప్రతిసారీ జగన్ గురించి చెప్పలేదన్నారు ఆయనకు అన్ని విషయాలు తెలుసన్నారు. విశాఖలో ఇబ్బంది పెట్టిన విషయాలు, సినిమాలు ఆపిన సంగతి తెలియదా అన్నారు. ఆయనకు అన్ని విషయాలు తెలుసన్నారు.గత నాలుగున్నరేళ్లగా అరాచక పాలన ఎలా ఉందో చూస్తున్నామన్నారు జనసేనాని. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా కేసులు పెట్టి చాలా అన్యాయంగా ఆయన్ను రిమాండ్‌కు పంపించడం బాధాకరమన్నారు. చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించడానికి వచ్చానన్నారు. చంద్రబాబుకు, తనకు గతంలో పాలసీలపరంగా భిన్నమైన ఆలోచనలు ఉన్నాయన్నారు. తాను విడిగా పోటీ చేశాను జనసేన పార్టీ తరఫును తాను రాష్ట్రం బావుండాలని కోరుకున్నానన్నారు. 2014లో జనసేన పార్టీ స్థాపించిన సమయంలో ఏపీ విభజన తర్వాత రాజధాని లేదు, విభజన సమస్యలు ఉన్నాయన్నారు.యూపీఏ సరైన న్యాయం చేయలేకపోయిందని ఆ రోజు నుంచి తాను తీసుకున్న నిర్ణయాలు చాలామందికి ఇబ్బందిగా మారాయన్నారు. 2014లో నరేంద్ర మోదీకి మద్దతు పలికానని దక్షిణాది రాష్ట్రాల్లో తాను ముందుకు వచ్చి బీజేపీకి మద్దతు ఇచ్చానన్నారు. దేశానికి బలమైన నాయకత్వం కావాలని తాను కోరుకున్నానని అందుకే మోదీకి మద్దతు పలికినట్లు చెప్పుకొచ్చారు. ఆ రోజు తనను అందరూ తిట్టారు తాను నిర్ణయం తీసుకుంటే వెనక్కు వెళ్లను అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మోదీ పిలిస్తే వెళ్లానని టీ, ఫోటోను కూడా అడగను అన్నారు.

2014లో బీజేపీ, టీడీపీకి మద్దతు ఇవ్వడానికి ముఖ్య కారణం విడిపోయిన ఏపీకి అనుభవం ఉన్న నాయకుడు కావాలని అనుకున్నానన్నారు. 2020 విజన్ ఎవరికీ అర్థం కాలేదని మాదాపూర్ వెళితే లక్షలాదిమంది ఉద్యోగులు ఉంటారని హైదరాబాద్‌లో ఓ నగరాన్ని చంద్రబాబు నిర్మించారన్నారు. పాలసీలు, అభిప్రాయ బేధాలు ఉండొచ్చని కానీ ఆయన మేధస్సు, ఆలోచన తీరు చాలా గొప్పదన్నారు. అప్పుడు తాను కూడా హెూదా, ప్రత్యేక ప్యాకేజీ విషయంలోనే విభేదించానన్నారు.2013లో స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ప్రారంభమైందని ఈ ప్రాజెక్టులో తప్పులు జరిగితే దానికి సంబంధించిన వ్యక్తులపై విచారణ చేయాలన్నారు. సైబరాబాద్ సిటీని నిర్మించిన వ్యక్తికి రూ.317 కోట్లు స్కామ్ పెట్టి జైల్లో కూర్చోబెట్టడం దారుణమన్నారు. అన్యాయంగా కేసు పెడితే ఎలా అని ప్రశ్నించారు

ఈ అభియోగాలు మోపిన వ్యక్తి ఆర్థిక నేరాల్లో ఉన్న వ్యక్తి అన్నారు. పాలనపరంగా, పాలసీపరంగా విభేదాలు ఉండొచ్చని ఈ అభియోగాలు మోపిన వ్యక్తి ఏమైనా గొప్ప వ్యక్తా అన్నారు. ఆర్థిక నేరాలతో జైల్లో ఉన్న వ్యక్తి ఈడీ కేసులు ఉన్నాయన్నారు. కోర్టు అనుమతి తీసుకుని విదేశాలకు వెళ్లాలని అందర్నీ భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తి అన్నారు.గతంలో డేటా చౌర్యం చేశారన్న వ్యక్తి ఇప్పుడు చేస్తుంది ఏంటి అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తి అభియోగాలు చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో డెవలప్‌మెంట్ ఏం జరిగింది, పరిశ్రమలు ఏవైనా వచ్చాయా, సీపీఎస్ రద్దు చేశారా, రెండున్నరలక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని అవినీతి కూరుకుపోయి ఆ బురదను అందరి మీద చల్లుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఏదైనా చెబితే విభేదించే వారు కూడా ఉంటారు ఎవరైనా మాట్లాడితే అడ్డుకుంటున్నారన్నారు. రోడ్డుపైకి రాకూడదు, ఇంట్లో నుంచి బయటకు రాకూడదు అనడం దారుణమన్నారు.వీరి బాధను భరించలేక ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వను అని చెప్పానన్నారు. 30 ఏళ్లు అధికారంలో ఉంటానన్న వ్యక్తి బాధ్యతగా ఉండుంటే బాలయ్య, లోకేష్ మధ్యలో నిలబడి ఉండేవాడిని కాదన్నారు.
ఈ పరిస్థితిని జగన్ కల్పించారని రోడ్లు లేవు, భూ కబ్జాలు, దోపిడీ చేస్తున్నారు, బెదిరిస్తున్నారన్నారు. అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనం అవుతుందన్నారు చంద్రబాబుకు జరిగింది అని కాదు రేపు మన ఇంట్లో కూడా జరగొచ్చన్నారు. రోడ్డుపై నిరసన తెలిపితే హత్యాయత్నం కేసు పెట్టారని ఎవరూ చట్టానికి అతీతులుకారన్నారు. నిర్ణయాలు తీసుకున్న తర్వాత అధికారులు అమలు చేస్తారని ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపే యుద్ధం కావాలంటే యుద్ధానికి సిద్ధమే అన్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తప్పుల్ని సరిచేసుకుంటే మంచిదన్నారు.

# 21 వరకు బీఆర్ఎస్ వరుస కార్యక్రమాలు

చేస్తున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించే వేడుకల్లో సీఎం కేసీఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. జిల్లా కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రభుత్వవిప్‌లు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయనున్నారు. ఇక, ఈనెల 21న రెండో విడత డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి సిద్ధమవుతోంది బీఆర్ఎస్ ప్రభుత్వం. హైదరాబాద్‌లో 50 నుంచి 60 వేల కోట్ల రూపాయల విలువచేసే డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిరుపేదలకు పంపిణీ చేయనుంది. 23 నియోజకవర్గాలకు చెందిన మరో 13వేల 300 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేయనున్నారు. మొదటి విడతలో అందించినట్టే పండుగ వాతావరణంలో డ్రాలో ఎంపిక చేసిన 13వేల 300 మంది నిరుపేదలకు గౌరవంగా డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాను అందజేయనున్నారు. మొత్తంగా నేటి నుంచి వారం పాటు జరగనున్న వరుస కార్యక్రమాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతోంది. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాల ప్రారంభోత్సాలను పండుగలా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. దీంతో తెలంగాణలో వారం పాటు గులాబీ హడావుడి కనిపించనుంది.

# నీటిలో మెట్రో మార్గం

కలకత్తా (ప్రశ్న న్యూస్) దేశంలోని 15 నగరాల్లో మెట్రో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. అయితే ఇవన్నీ బ్రిడ్జిలపై నుంచి వెళ్తున్నాయి. అయితే దేశంలో త్వరలోనే నీటి అడుగు భాగం నుంచి ప్రయాణించే మెట్రో రైళ్లు కూత పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే జరుగుతుండగా ఈ ఏడాది డిసెంబర్‌లో తొలి దశ అండర్ వాటర్ మెట్రో రైలు పట్టాలెక్కనుందని అధికారులు వెల్లడించారు. దేశంలో తొలి మెట్రో రైలును ప్రారంభించిన కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ ఇప్పుడు తొలి అండర్ వాటర్ మెట్రో రైలును కూడా ప్రవేశపెట్టబోతోంది. దీనికి సంబంధించిన ప్రాజెక్ట్ చివరి దశ పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు కేఎమ్ఆర్‌సీ అధికారులు తెలిపారు. కోల్‌కతాలోని హుగ్లీ నది అడుగు భాగం నుంచి ఈ అండర్ వాటర్ మెట్రో మార్గాన్ని నిర్మిస్తున్నారు. కోల్‌కతా నగరంలోని తూర్పు వైపు నుంచి పశ్చిమ వైపు ప్రాంతాన్ని కలిపే మొత్తం 16 కిలోమీటర్ల పొడవునా ఈ మెట్రోను నిర్మిస్తున్నారు. అయితే ఇందులో కేవలం 4.8 కిలోమీటర్ల దూరం మాత్రమే నీటి అడుగు భాగంలో నుంచి మెట్రో రైలు పరుగులు పెట్టనుంది. ఎస్ప్లానేడ్ నుంచి హౌరా స్టేడియం వరకు ఈ అండర్ వాటర్ మెట్రో ప్రయాణించనుంది. ఈ రూట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి 12 నిమిషాలకు ఒక మెట్రో ప్రయాణించనున్నట్లు కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీవాత్సవ వెల్లడించారు. ఈ అండర్ వాటర్ మెట్రో తొలి దశ ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఇక జూన్ 2024లో పూర్తి 16 కిలోమీటర్ల కారిడార్‌లో మెట్రో సేవలు విస్తరించనున్నట్లు చెప్పారు.దేశంలోనే మొట్టమొదటగా ఒక నది కింద మెట్రో రైలు నిర్మాణం ఎంతో సంక్లిష్టంగా ఉందని శ్రీవాత్సవ తెలిపారు. ఈ మొత్తం కారిడార్‌లో సీల్దా నుంచి హౌరా స్టేడియం వరకు ఉన్న 2.4 కిలోమీటర్ల మార్గం మరింత సంక్లిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నది లోపల మెట్రో రైల్ ట్రయల్స్ కొనసాగుతున్నాయని నవంబర్ చివరి వారంలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక మెట్రో రైలు మార్గంలో టన్నెల్‌లోకి నీరు ప్రవేశించకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. 1.4 మీటర్ల వెడల్పుతో కాంక్రీట్ రింగ్‌లను ఏర్పాటు చేశారు. దీంతో పాటు నీటిని పీల్చుకునేలా వాటికి హైడ్రోఫిలిక్ గాస్కెట్లను బిగించారు. అయితే ఇలాంటి టెక్నాలజీని యూరోస్టార్ అనే కంపెనీ లండన్, పారిస్ నగరాల మధ్య రాకపోకల కోసం అభివృద్ధి చేసినట్లు కేఎమ్ఆర్‌సీ వెల్లడించింది. ఈ అండర్ వాటర్ మెట్రో రైల్ టన్నెల్ అందుబాటులోకి వస్తే కోల్‌కతా - హౌరా మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అధికారులు వెల్లడించారు. సెక్టార్ వి - హావ్ డా మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గుతుందని పేర్కొన్నారు. హౌరా నుంచి సెల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గంటన్నర సమయం పడుతుందని.. అదే ఈ అండర్ వాటర్ మెట్రో ద్వారా కేవలం 40 నిమిషాల్లో వెళ్లిపోవచ్చని తెలిపారు. దీంతోపాటు రోడ్లపై ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుందని స్పష్టం చేశారు. అయితే ఏదైనా టెక్నికల్ సమస్యలతో ఆ టన్నెల్‌లో మెట్రో రైల్ ఆగిపోతే ప్రయాణికులు పక్కనే ఉన్న వాకింగ్ ట్రాక్ నుంచి బయటికి రావచ్చని తెలిపారు. లండన్, పారిస్ నగరాల మధ్య ఉన్న ఈ అండర్ వాటర్ మెట్రో రైలు సేవలు త్వరలోనే కోల్‌కతాలోనూ ప్రారంభం కానున్నాయి. ఈ మెట్రో టన్నెల్ నిర్మాణానికి దాదాపు రూ.120 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఇందులోని హౌరా స్టేషన్ గరిష్టంగా 33 మీటర్ల లోతుగా ఉంటుందని తెలిపారు.


# ఎట్టకేలకు బెయిల్ కోరిన చంద్రబాబు

లిస్ట్ అయిన తర్వాతే విచారణ తేదీపై స్పష్టత రానుంది. చంద్రబాబు లాయర్లు బెయిల్ కోసం రెండు పిటిషన్‌లు వేయగా సీఐడీకి నోటీసులు ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీఐడీ రేపు కౌంటర్ దాఖలు చేయనుంది. ఈ పిటిషన్లు ఎల్లుండి విచారణకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, ఏసీబీ రిమాండ్ ఆర్డర్లను కొట్టేయాలని హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. బుధవారం దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇరువైపులా వాదనలు వినాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన న్యాయమూర్తి ఈ నెల 19కి విచారణను వాయిదా వేశారు. ఇదే సమయంలో చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ విషయంలో హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. సెప్టెంబరు 18 వరకు సీఐడీ కస్టడీ పిటిషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏసీబీ కోర్టును ఆదేశించింది. ఈ నెల 18న వినాయక చవితి పండుగ నేపథ్యంలో సెలవు దినం కావడం వల్ల.. ఈ నెల 19న దీనిపైనా విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలోనూ చంద్రబాబు వేసిన బెయిల్ పిటిషన్ కూడా ఈ నెల 19కు వాయిదా పడింది.మరోవైపు, అన్నమయ్య జిల్లా అంగళ్లు ఘటనలో పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 20కి వాయిదా పడింది. ఈ కేసు పూర్తి వివరాలతో హాజరు కావాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న సమయంలో అంగళ్లు వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. అధికార పార్టీ కార్యకర్తలు తమపై రాళ్లు రువ్వారని చంద్రబాబు పిటిషన్ వేశారు. తన సెక్యూరిటీ సిబ్బంది కాపాడారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. అంగళ్లు ఘర్షణలో 179 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఇందులో చంద్రబాబును ఏ-1గా చేర్చారు.
హత్యాయత్నంతో పాటు వివిధ సెక్షన్ల కింద అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేశారు. ‘సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి’ పేరిట ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగళ్లు మీదుగా ఆయన వెళుతున్నప్పుడు టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణులు మధ్య ఘర్షణలు ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై పోలీసులు కేసు నమోదుచేసి ఏ 1గా చేర్చారు.

# జనసేనతోనే ఉన్నాం

చూసుకుంటుందన్నారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలా అనేదానిపై కేంద్ర నాయకత్వం స్పష్టత ఇస్తుందిని ఏపీ బీజేపీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా అన్నీ చర్చించి నిర్ణయిస్తారన్నారు. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీతో బిజెపి పొత్తు కొనసాగుతోందని తెలిపింది. అయితే ఏపీలో బీజేపీ వైసీపీకి దగ్గరగా ఉందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. కానీ తాము వైఎస్ఆర్‌సీపీకి దగ్గరా లేమని ఆ పార్టీ నేతలు చెబుతూ ఉంటారు. సోము వీర్రాజును మార్చి పురందేశ్వరికి బాధ్యతలు ఇచ్చిన తర్వాత వైఎస్ఆర్‌సీపీ సర్కార్‌పై విమర్శలు పెంచారు. తెలుగుదేశంతో పొత్తులపై ఢిల్లీలో స్థాయిలో చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఓ సారి ఢిల్లీ వెళ్లి జేపీ నడ్డా, అమిత్ షాలతో చర్చలు జరిపారు. అయితే ఆ సమావేశం తర్వాత పూర్తి వివరాలు వెలుగులోకి రాలేదు. తెలంగాణలో బీజేపీతో పొత్తు ఉండదని ఇప్పటికే ఆలస్యమయిందని చంద్రబాబు.. ఎన్టీఆర్ నాణెం విడుదల సందర్భంగా ఢిల్లీకి వెళ్లినప్పుడు మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఏపీలో పొత్తులపై కాలనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. టీడీపీ గతంలో ఎన్డీఏలో భాగస్వామి. అందుకే మళ్లీ ఎన్డీఏలో చేరుతుందని జాతీయ మీడియాలో గతంలో ప్రచారం జరిగింది. కానీ ఇటీవలి కాలంలో ఏపీ రాజకీయాల్లో జరిగిన మార్పులతో పవన్ కల్యాణ్ ఒక్క సారిగా తన మనసు మార్చుకున్నారు. చంద్రబాబుతో ములాఖత్ తర్వాత పొత్తును ప్రకటించేశారు. బీజేపీ కలిసి వస్తే సరి లేదంటే లేదన్నట్లుగా మాట్లాడారు. దీంతో ఏపీలో బీజేపీ పరిస్థితి ఒంటరి అయినట్లు అయింది.

# బాబుకి తోడుగా మేము సైతం రిలే నిరాహార దీక్షలో తెలుగుదేశం నేతలు




**శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సుండి పెంట రింగ్ పార్కు దగ్గర అక్రమ అరెస్టును నిరశిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

చంద్ర బాబు నాయుడు మచ్చలేని నాయకులు అని, ఆయన ఏటువంటి తప్పు చెయ్యకపోయినా, పెట్టిన కేసులో ఏటువంటి ఆధారాలు లేకపోయినా,73 ఏళ్ల వయస్సులో ఆ మహా మనిషిని రాజకీయ కక్ష్యతో, అధికారం వుంది కదా అని సీఐడీ, పోలీస్ వ్యవస్థలను వాడుకొని బాబు గారిని ఇబ్బందికి గురి చేస్తున్నారని, మరో ఆరు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, ప్రభుత్వం మారితే ముఖ్యమంత్రి పరిస్తితి ఎంత దారుణంగా వుంటుందో తెలుసుకోవాలని, బాబు గారినీ బయటికి వదిలేంత వరకు కూడా ఈ రిలే నిరాహారదీక్షలు అనేవి చేస్తూనే వుంటామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.



## క్లీవేజ్ అందాలతో
# కిల్లింగ్ లుక్

టాలివుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరు రాశి ఖన్నా.. ఒకప్పుడు వరుస హిట్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఈమధ్య సినిమా అవకాశాలు తగ్గినట్లు కనిపిస్తున్నాయి.. కానీ సోషల్ మీడియాలో వరుస ఫోటో షూట్ల తో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటూ వస్తుంది.. తాజాగా బ్లాక్ ఫిట్ డ్రెస్సులో క్లివేజ్ షో చేసింది.. హాట్ అందాలతో కిల్లింగ్ లుక్ ఫోటోలను నెట్టింట షేర్ చేసింది.. ఆ ఫోటోలు ఇంటర్నెట్ ను షేక్ చేస్తున్నాయి.. తాజాగా ముంబై వేదికగా జరిగిన గ్లోబల్ స్పా అవార్డ్స్ ఈవెంట్లో రాశి ఖన్నా తళుక్కున మెరిశారు. ఆమె బ్లాక్ డిజైనర్ వేర్లో సందడి చేశారు. రాశి ఖన్నా గ్లామరస్ లుక్ వైరల్ అవుతుంది.. బ్లాక్ బాడీ కాన్ డ్రెస్ లో రాశి ఖన్నా క్లీవేజ్ అందాలు మైండ్ బ్లాక్ చేశాయి. అవార్డుల ఈవెంట్లో అందరి కళ్ళు ఆమె మీదే ఉన్నాయి.. ఈ ఈవెంట్ కు అమ్మడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఇక ఈ మధ్య ఎక్కువగా ముంబైలోనే ఉంటున్న రాశి ఖన్నా అక్కడి దర్శక నిర్మాతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు..తెలుగులో గత రెండేళ్లుగా హిట్ సినిమాలు లేకపోవడంతో బాలివుడ్ బాట పట్టింది.. అక్కడ పాగా వేసేందుకు తెగ ప్రయత్నాలు చేస్తుంది.. ప్రస్తుతం సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా తెరకెక్కుతున్న యోధ మూవీలో రాశి ఖన్నా హీరోయిన్ గా నటిస్తుంది. యోధ ఈ ఏడాది చివర్లో విడుదల కానుంది.. అలాగే తమిళంలో అరణ్మణై, మేధావి చిత్రాల్లో నటిస్తున్నారు. ఇవి రెండు చిత్రీకరణ దశలో ఉన్నాయి. 2020 తర్వాత రాశి ఖన్నా తమిళంలో అధికంగా చిత్రాలు చేయడం విశేషం. కార్తీకి జంటగా ఆమె నటించిన సర్దార్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇకపోతే ఈ అమ్మడు నటించిన లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ పార్జీ. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలు చేశారు. ప్రైమ్ లో స్ట్రీమ్ అవుతున్న పార్జీ పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.

## ఫ్యామిలీతో దుబాయ్‌కి
# జూనియర్‌ఎన్‌టీఆర్



'దేవర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న హీరో జూనియర్ ఎన్‌టీఆర్ తాజాగా తన కుటుంబంతో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. సైమా అవార్డుల కోసం దుబాయ్ పయనమయ్యారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ట్విట్టర్‌లో తెగ ట్రెండ్ అవుతోంది. ఇక ఇప్పటికే ఈ ఈవెంట్ కోసం పలువురు సినీ తారలు సైతం దుబాయ్?కు పయనమయ్యారు. ఈ క్రమంలో ఎన్టీఆర్‌తో పాటు హీరోలు యశ్, రిషబ్ శెట్టి, హీరోయిన్లు మృణాల్ ఠాకూర్, శ్రీలీల కూడా సైమా అవార్డ్స్ వేడుకలో పాల్గొననున్నారు. మరోవైపు 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఇప్పటికే తన పర్ఫామెన్స్ కోసం ప్రాక్టీస్ మొదలెట్టింది. దానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. అలాగే ఈ ఏడాది సైమా అవార్డుల్లో 'ఆర్‌ఆర్‌ఆర్' ఏకంగా 11 కేటగిరిల్లో నామినేషన్స్ దక్కించుకుంది. ఇక 'సీతారామం' చిత్రానికి 10 కేటగిరిల్లో నామినేషన్స్ దక్కాయి. మరోవైపు 'కాంతార', 'కేజీయఫ్2' సినిమాలకు 11 కేటగిరిల్లో నామినేషన్స్ దక్కాయి. తెలుగులో ఉత్తమ నటుడి కేటగిరిలో ఎన్‌టీఆర్, రామ్ చరణ్, నిఖిల్, సిద్ధూ జొన్నలగడ్డ, దుల్కర్ సల్మాన్, అడివి శేష్ పోటీపడుతున్నారు. మరోవైపు ఎన్‌టీఆర్ వెళ్లిన విమానంలో బుల్లితెర స్టార్, నటి హిమజ కూడా దుబాయ్ వెళ్లారు. ఇక ఫ్లైటులో వీరిద్దరు కలిసిన ఓ ఫొటోను హిమజ ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. ఎన్‌టీఆర్ కనిపించిన వెంటనే 'అన్నా' అని పిలిచాంటూ ఆ పోస్ట్ కింద రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో కూడా నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇక జూనియర్ ఎన్‌టీఆర్ ప్రస్తుతం 'దేవర' సినిమాలో నటిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్‌టీఆర్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కూడా ఈ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సినిమాలకు బ్రేక్ తీసుకున్న అలియా



ప్రస్తుతం బాలివుడ్ బ్యూటీ అలియా భట్ తన భర్త రణబీర్ కపూర్ మరియు కుమార్తె రాహాతో కలిసి న్యూయార్క్‌లో ఉంది. కుటుంబ సమేతంగా అభిమానులు డిన్నర్ చేయడాన్ని గమనించారు.. ఈ జంట %ఖూ% ఓపెన్‌కు కూడా హాజరయ్యారు. ఇప్పుడు, ఆలియా తన షెడ్యూల్‌ను ఆఫ్ డేలో చూడటానికి సోషల్ మీడియాకు తీసుకువెళ్లింది%శా% ప్రస్తుతం షూటింగ్ కు బ్రేక్ తీసుకున్న రోజూ తాను ఎం చేస్తుందో వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.. ఆ వీడియో వైరల్ అవుతుంది..ఆ వైరల్ అవుతున్న వీడియోలో అలియా స్విమ్మింగ్ పూల్ లో ఉంది.. ఆమె తన తలని తన చేతులపై ఉంచి, నేలపై ముడుచుకున్నట్లుగా, పూల్ దగ్గర ఉన్న తన వీడియోను పోస్ట్ చేసింది. వీడియోలోని టెక్స్ట్, 'నా సెలవు రోజున నా షెడ్యూల్' అని ఉంది. మరుసటి క్షణం, ఆమె తన వీపుపై నీటిలో తేలియాడుతూ కనిపించింది 'అంతే. అదే నా షెడ్యూల్' అనే వీడియో బయటకు వచ్చింది. ఆమె స్లీపింగ్ ఎమోజీతో '%ణచీణ%' అని పోస్ట్‌కి క్యాప్షన్ ఇచ్చింది. ఆలియా వీడియోలో ప్రకాశవంతమైన పింక్ స్విమ్‌సూట్‌ను ధరించి తన జుట్టును బన్‌లో కట్టుకుంది. మేకప్ లేకుండా కూడా అలియా చాలా అందంగా కనిపించింది.. అభిమానులు ఆమె నా సమయాన్ని జరుపుకుంటే, అర్జున్ కపూర్ తన జీవితంలో కూడా అదే కోరుకుంటున్నట్లు పోస్ట్ చేశాడు. 'నా జీవితంలో ఈ షెడ్ %ం% ఈ హోటల్ కావాలి.' అభిమానులు అలియా భట్‌ను 'వాటర్ బేబీ' అని పిలిచారు మరియు కొందరు పోస్ట్ చేయడానికి ఉల్లాసకరమైన వ్యాఖ్యలు కూడా చేశారు. వాటిలో కొన్ని, 'హుమారా తో పన్నీ కా బాటిల్ భర్నా హెూతా హై,' 'ఐసీ లైఫ్ అమీరోన్ కో హై మిల్తీ హై,' మరియు 'కాష్ యే పానీ హమారా భీ షెడ్యూల్ హెూతా' అని చదివారు..శనివారం, బ్రహ్మాస్త్రా ఒక సంవత్సరం పూర్తయినందున, ప్రముఖ మహిళ అలియా భట్, రణబీర్ కపూర్, దర్శకుడు అయాన్ ముఖర్జీతో షూట్ నుండి కొన్ని చూడని %దీూ% ఫుటేజీని పంచుకున్నందున అభిమానులను నాస్టాల్జిక్ రైడ్‌కు తీసుకెళ్లాలని నిర్ణయించుకుంది. రణబీర్, అలియా ప్రేమలో పడి, సినిమా విడుదలకు కొన్ని నెలల ముందు పెళ్లి చేసుకున్న చిత్రం బ్రహ్మాస్త్ర. దర్శకుడు అయాన్ ముఖర్జీ అలియాతో ఒక సన్నివేశాన్ని రిహార్సల్ చేయడంతో వీడియో ప్రారంభమవుతుంది, రణబీర్ వారిని పక్క నుండి చూస్తున్నాడు. అతను ఇద్దరినీ ఆటపట్టిస్తూ 'మొమెంట్ హై, మొమెంట్ హై' అనడం విన్నాడు. ఆలియా వారి పాత్రల ఫస్ట్ లుక్‌ని, ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో వారి మొదటి ప్రిపరేషన్‌కు ప్రయాణిస్తున్న వీడియోను కూడా షేర్ చేసింది. విమానంలో అయాన్ ధ్యానం చేస్తున్న వీడియోను కూడా ఆమె షేర్ చేసింది%శా% రణబీర్, అలియా ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.. వీరిద్దరికీ ఒకపాప కూడా ఉంది.. ప్రస్తుతం అలియా వేకేషన్ ను ఎంజాయ్ చేస్తుంది..

# మ్యాచ్ మధ్యలో మెరిసిన మెరుపుతీగ




ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య సూపర్ 4 మ్యాచ్ జరగడానికి ముందు ఓ అందమైన అమ్మాయి టీవీల్లో ఒక్కసారిగా తళక్కుమంది. ఆ మెరుపు తీగను చూసిన క్రికెట్ ప్రేమికులు ఆమె కోసం ఇంటర్నెట్‌లో వెతకడం మొదలు పెట్టారు. ఎంతలా అంటే.. ఈ ముద్దుగుమ్మ ఎవరూ..? అంటూ సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలను షేర్ చేయడంతో ఒక్కసారిగా వైరల్ అయ్యింది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ అమ్మాయి భారత జట్టు జెర్సీని ధరించి టీమిండియాకు మద్దతుగా నిలిచింది. ఆసియా కప్ సూపర్-4లో భారత్ మరియు పాకిస్తాన్ మరోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో బాబర్ అజామ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు వచ్చిన రోహిత్ శర్మ, శుభమన్ గిల్ పవర్ ప్లేలో పాక్ ఫాస్ట్ బౌలర్లను చిత్తు చేశారు. దీంతో స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు భారత బ్యాటింగ్‌ను ఉత్సాహపరిచారు. అయితే, సరిగ్గా అదే సమయంలో ఈ చిన్నది కనిపించి కనువిందు చేసింది. మీరు కూడా ఈ వైరల్‌గా మారిన ఈ అమ్మాయి గురించి తెలుసుకోవాలనుకుంటే.. మేము మీకు ఆ వివరాలను ఇక్కడ అందిస్తున్నాం. ఈ అమ్మాయి ఆఫ్ఘనిస్తాన్‌కి చెందినది ఈమె పేరు వాజ్మా అయుబి. వాజ్మా ఓ వ్యాపారవేత్త, మోడల్, క్రికెట్ ఫ్యాన్.. క్రికెట్ మ్యాచ్‌లలో ఆఫ్ఘనిస్తాన్‌ను ఉత్సాహపరుస్తున్న వాజ్మా అయూబీ చాలాసార్లు కనిపించింది. ఆఫ్ఘనిస్తాన్ తర్వాత ఆమె ఏదైనా జట్టుకు అభిమాని అయితే అది టీమిండియా అని ఆమె స్వయంగా వ్యక్తం చేసింది. వజ్మా భారతదేశాన్ని తన రెండవ ఇల్లు అని కూడా అభివర్ణించారు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన వాజ్మా అయూబీ ఆసియా కప్ 2022 మ్యాచ్‌లో సంప్రదాయ దుస్తులు ధరించి, చేతిలో ఆ దేశ జాతీయ జెండాతో తన అభిమాన జట్టుకు మద్దతుగా నిలిచినప్పుడు ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా సంచలనంగా మారింది.. క్రీడ పట్ల ఆమెకున్న మక్కువ, ప్రపంచానికి ఆమె ఆఫ్ఘన్ అభిమాని అనే సందేశాన్ని పంపించింది. ఆమె అందం కూడా ఇందుకు కారణంగా మారింది. వాజ్మా ఒక మోడల్, ప్రస్తుతం %ఖూజు%లోని దుబాయ్‌లో ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ తన ప్రదర్శనలను ఇస్తోంది.

# రష్మిక జిమ్ కష్టాలు..



పాన్ ఇండియా లెవల్లో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది రష్మిక మందన్నా. పుష్ప తో ఈ అమ్మడి రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. శ్రీవల్లి పాత్రలో రష్మిక నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ బాక్సాఫీస్ వద్ద మంచి విజయం అందుకోవడంతో బాలీవుడ్ నుంచి ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో హిందీలో వరుస చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది రష్మిక. ఇప్పటికే గుడ్ బై, మిషన్ మజ్ను చిత్రాలతో నార్త్ అడియన్స్ ను అలరించిన ఈ కన్నడ బ్యూటీ.. ఇప్పుడు యానిమల్ తో మరోసారి ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతుంది. డైరెక్టర్ సందీప్ వంగా దర్శకత్వం వహిస్తోన్న ఈ మూవీలో బీటౌన్ హీరో రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్నారు. మరోవైపు పుష్ప 2 చిత్రీకరణలోనూ పాల్గొంటుంది. ఇటీవలే ఆమె సెట్ లో అడుగుపెట్టినట్లు తెలియజేస్తూ పుష్పరాజ్ విల్లాను తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అయితే తాజాగా ఈ బ్యూటీ జిమ్ లో తెగ కష్టపడుతోన్న వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుంది. సాధారణంగా హీరోయిన్స్ ఫిట్నెస్ విషయంలో ఎక్కువగా ఫోకస్ పెడుతుంటారన్న సంగతి తెలిసిందే. జిమ్ లో కష్టతరమైన వర్కవుట్స్ చేయడం.. డైట్ ఫాలో కావడం చేస్తుంటారు. తాజాగా రష్మిక లెగ్ వర్కౌట్ తో ఎంత కష్టపడుతుందో ఓ వీడియో చూస్తే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే.. యానిమల్, పుష్ప 2 చిత్రాలు మాత్రమే కాకుండా రష్మిక చేతిలో లు ఉన్నాయి. ఇటు నితిన్ సరసన ఓ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఈ మూవీ నుంచి రష్మిక తప్పుకుందంటూ కొద్ది రోజులుగా వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అఫీషియల్ ప్రకటన మాత్రం రాలేదు. అటు బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ రష్మికకు అవకాశాలు వస్తున్నట్లుగా సమాచారం.

## ఏడు రోజుల్లో రూ.600 కోట్లు

ప్రస్తుతం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద జవాన్ చిత్రం సత్తా చాటుతోంది. చాలా కాలం తర్వాత బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ ఖాతాలో బ్లాక్ బస్టర్ హిట్ పడింది. కొద్ది రోజుల క్రితం పఠాన్ తో కంబ్యాక్ ఇచ్చిన ఖాన్.. ఇప్పుడు జవాన్ తో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశాడు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన ఈ థియేటర్లలో వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటికే దాదాపు 500 కోట్లు మార్క్ క్రాస్ చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఏకంగా రూ.600 కోట్ల క్లబ్ లోకి చేరింది. ఏడవ రోజున దాదాపు రూ.21.50 కోట్లు రాబట్టినట్లుగా తెలుస్తోంది. కేవలం భారతదేశంలోనే అన్ని భాషల్లో కలిపి మొత్తం రూ.366 కోట్లు కలెక్షన్స్ వచ్చాయి. ఇక మంగళవారంతో పోలిస్తే బుధవారం వసూళ్లు కాస్త తగ్గినప్పటికీ కు రెస్పాన్స్ మాత్రం ఎక్కువగానే ఉంది. ఏడో రోజు మొత్తం రూ.23 కోట్లు రాబట్టగా.. అందులో హిందీ వెర్షన్ కు రూ.21.5 కోట్లు%శా% తమిళంలో రూ.95 లక్షలు.. తెలుగు రాష్ట్రాల్లో రూ.85 లక్షలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ వీకెండ్ లోనూ జవాన్ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. మొదటి రోజు రూ.75 కోట్లు రాబట్టి బాద్ షా స్టామినా ఏంటో నిరూపించింది జవాన్ చిత్రం. ఆ తర్వాత ఆరు రోజుల్లోనే రూ.500 కోట్లకు క్రాస్ చేసింది.

# జర్నలిజం అనేది కత్తిమీద సాము లాంటిది

- జర్నలిజం బతకాలంటే నైతిక విలువలు కలిగి ఉండాలి
- యథార్థంగా సమాజంలోని మంచి చెడులపై వార్తలు రాయాలి
- ఎలక్ట్రానిక్ మీడియా, పత్రిక రంగం ద్వారా అనర్థాలు పెరిగిపోతున్నాయి
- సోషల్‌మీడియాలో వచ్చిన వార్తలన్నీ సత్యాలు కావు
- తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగం లో పత్రిక స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యానికి మూల స్తంభం లాంటిది. ఫోర్త్ ఎస్టేట్ అని పిలవబడే పత్రికా స్వేచ్ఛను కొందరు దురుద్దేశంతో నైతిక విలువలను దిగజార్చి మంటగలుపుతున్నారు అని సీనియర్ పాత్రికేయులు పేర్కొంటున్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులు, అధికారులు ,ప్రజాప్రతినిధులు చేసే తప్పులను ఎత్తి చూపించే నైతిక హక్కు పత్రిక రంగాని దే అని కత్తి కన్నా కలం గొప్పది అనే సూక్తి. పత్రికా సమాజానికి ఒక దిక్సూచి లాంటిది. సమాజంలో పేదరికం అవినీతి దారిద్యం రోజురోజుకి పెరిగిపోతూ ఉన్నవాడు మరింత ఉన్నవాడు గానే మిగిలిపోతున్నాడు. పేదలు ఎప్పటికీ పేదలగానే మిగిలిపోతున్నారు. రాజకీయ పాలకులు ఎక్కడున్నారు ఏం చేస్తున్నారు. భారతదేశానికే స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయింది. బడ్జెట్లో సంక్షేమానికి అభివృద్ధికి లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉదరగొట్టే ఉపన్యాసాలు తప్ప చేతల్లో చూపించలేని దౌర్భాగ్య స్థితిలో నేడు నైతిక విలువలు కోల్పోయి రాజకీయాలు చేస్తున్నారు పాలకులు. ఒకప్పుడు కమ్యూనిజం, జర్నలిజం అంటే పేదోడికి అండగా నిలిచే ఫోర్త్ ఎస్టేట్ ను రాజకీయ పాలకులు గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో జర్నలిజం అవినీతి వంతమైన రాజకీయాల్లోకి కలిసిపోయి నేడు దౌర్భాగ్య స్థితిలో పత్రికా రంగం ఉందంటే సిగ్గుచేటు. నీతి నిజాయితీగా సమాజంలో జరిగే అవినీతి ,అక్రమాలు, ప్రజాధనాన్ని వృధా చేస్తున్న పాలకులు అధికారులకు సింహ స్వప్నమైన పత్రికలు నడిపే యజమాన్యాలు రాజకీయ పార్టీలకు దాసోహమై చీకటి ఒప్పందాలు చేసుకొని పత్రికా స్వేచ్ఛను పూర్తిగా హరించి వేస్తున్నాయంటే మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు మాయని మచ్చగా మారి మహనీయుడిని అవమానపరిచే విధంగా నేడు పత్రికలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, కాసులకు కక్కుర్తి పడి పత్రికా స్వేచ్ఛను అపహాస్యం చేస్తున్నాయి. జర్నలిజానికి ఎప్పుడైతే నైతిక విలువలు కలిగి ఉంటాయో సమాజ సేవకు న్యూస్ రిపోర్టర్లు, జర్నలిస్టులు ఒక సైనికుల్లాగా ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లే విధంగా వార్తా కథనాలు రాసి అవి పరిష్కరించగలిగిన నాడే జర్నలిజం బతుకుతుందని లేకుంటే సమాజంలో మానవ మనుగడకు రాజకీయాలు ఎలా భ్రష్టు పట్టిస్తున్నాయో జర్నలిజం కూడా మాయని మచ్చగా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉంది. జర్నలిస్టులు నిష్పాక్షికత, సత్యసంధత, నైతికత అనే మూడు విలువలు పాటించాలని, యథార్థంగా సమాజంలోని మంచి చెడులపై వార్తలు రాయాలని జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండాలి అదే నిజమైన జర్నలిజం అని సీనియర్లు సూచించారు. పత్రిక రంగంలో రోజురోజుకు పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటిని అనుగుణంగా జర్నలిస్టులు, వ్యవహరించాలని కోరారు. సమాజంలో ఉన్న మంచి, చెడులపై జాగ్రత్తగా వ్యవహరిస్తూ వార్తలు రాయాలన్నారు. పత్రిక రంగం ద్వారా అనర్థాలు పెరిగిపోతున్నాయని, జర్నలిజం అనేది కత్తిమీద సాము లాంటిదన్నారు. ఉత్తమ జర్నలిస్టులుగా ఎదగాలంటే నిష్పాక్షికత, నైతికత ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. కావాల్సిన సమాచారాన్ని పూర్తిగా తెలుసుకున్న తర్వాతే వార్తలు రాయాలని, రాసిన వార్తలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తు చేశారు. జర్నలిజం విద్యార్థులు ముందుగా భాష, పదజాలంపై పట్టుండాలని, దీని కోసం పత్రికలు, పుస్తకాలు చదివి పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. వార్తపత్రికలతో పాటు ఫేస్‌బుక్, వాట్సాఫ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలు సమాచారం అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, కానీ సోషల్‌మీడియాలో వచ్చిన వార్తలన్నీ సత్యాలు కావని గుర్తించాలని వాటిని నిర్ధారణ చేసుకోవాలన్నారు. మనకు వచ్చిన సమాచారం సహాయంతో జరిగిన సంఘటనతోపాటు జరగబోయే అంశాలపై విశ్లేషణ చేసి వార్తలు రాయాలన్నారు. సమాజంలోని ప్రజల ఆలోచన విధానాన్ని ప్రభావితం చేసే శక్తి పత్రికలకు, మీడియాకు ఉంటుందని, రాజకీయ, సామాజిక విషయాలను ఏ పత్రిక ఎంతబలంగా ప్రజల్లోకి తీసుకెళ్తే ఆ పత్రికలను పాఠకులను ఆకర్షిస్తాయన్నారు. ఇటీవల కాలంలో ప్రజల సమస్యలపై అవినీతి అక్రమాలపై అధికారుల హస్తం ఉంటుందని పత్రికలలో వచ్చిన కథనాలపై కూడా ప్రభుత్వ అధికారులు పాలకులు స్పందించడం లేదు. ఉన్నది ఉన్నట్లు రాయడం కాకుండా విశ్లేషించి వార్తలు రాయాలని, ఆలోచన శక్తిని పదునుపెడితే జర్నలిజం వృత్తిలో రాణిస్తారని నిత్యం కథనాలు రాయడం వల్ల ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. మేధావులు శాస్త్రవేత్తలు పండితులు ప్రజాస్వామ్యంలో జర్నలిజాన్ని కాపాడుకున్న రోజు దేశం , సమాజం ప్రజలు సుఖ శాంతులతో బ్రతికి బట్ట కట్టాలంటే భారత రాజ్యాంగంలోని జర్నలిజాన్ని బతికించుకోవాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా ఫ్రీగా స్వేచ్ఛ ఇవ్వగలిగిన నాడు జర్నలిజం బతికి బట్ట కడుతుంది.

## మల్లన్న సన్నిధిలో హుండీల లెక్కింపు



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ఈ నెల 14 న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,07,46,508/- నగదు రాబడి లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 34 రోజులలో (11.08.2023 నుండి 13.09.2023 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 324 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారు, 10 కేజీల 050 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 839- యుఎస్ డాలర్లు 1115 యూఏఈ దిర్హమ్, 1300 - యూరోప్, 100 - ఆస్ట్రేలియా డాలర్లు, 100 - మలేషియా రింగిట్స్, 85 - ఇంగ్లాండు పౌండ్స్, 10 - సింగపూర్ డాలర్లు, - 10 %-- % ఎస్. ఏ.యు రియాల్స్, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపులో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం ఈవో పోస్ట్ విషయంలో దేవాదాయ శాఖలో నాటకీయ పరిణామాలు

- ఈవో ఎస్ .లవన్న బదిలీపై కొనసాగుతున్న సందిగ్ధత
- కొత్తగా బాధ్యతలు చేపట్టడానికి దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వుల కోసం ఏదురుచుస్తున్న డి. పెద్ది రాజు



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)**ఈనెల 5న లవన్నను గుంతకల్ ఆర్డీవో గా బదిలీ చేసిన ప్రభుత్వం, శ్రీశైలం దేవస్థానం నూతన ఈవోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. పెద్దిరాజు నియామకం, వారం రోజులు గడుస్తున్న విధుల నుంచి రిలీవ్ కానీ ఎస్. లవన్న, కొత్తగా బాధ్యతలు చేపట్టడానికి దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న డి .పెద్దిరాజు ఐదో తేదీ జీవో జారీ అయింది అయినప్పటికీ బదిలీ కాకుండా ఇక్కడే ఉండడం పట్ల స్థానికంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, బదిలీ అయిన తర్వాత పరిపాలన విభాగంలో సంబంధిత అధికారులకు చార్జి ఇచ్చి లవన్న బదిలీ కావాల్సి ఉంది అయితే ఇంకా 20 రోజులపాటు శ్రీశైలంలో ఉంటాను అని లవన్న మీడియాకు చెబుతూ ఉండడం జరుగుతుంది వాస్తవానికి బదిలీ అయిన తర్వాత విధులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధం, తనకు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆశీస్సులు ఉన్నందువల్ల బదిలీ అయినా తాను కొనసాగుతానని ధీమాగా చెబుతున్నారు, లవన్న తీరు శ్రీశైల దేవస్థానంలో రెండేళ్ల నుంచి వివాదాస్పదంగానే ఉంది, ఆయన వైఖరి పట్ల ధర్మకర్తల మండలి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రా పర్మిట్ రూమా.?

- కూకట్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగి పడేసిన మద్యం సీసాలు
- పానం బాగాలేదు అని ప్రభుత్వ ఆసుపత్రికి పోతే ఉన్న పానం పోయేలా ఉంది
- చెత్త చెదారం తో హాస్పిటల్ పరిసరాలు








**కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం మాత్రం కార్పొరేట్ దవాఖానలకు దీటుగా సర్కారు వైద్యశాలలు ప్రజలకు సేవలందిస్తున్నాయి అంటుంటే.వైన్స్ ల వద్ద ఉన్న పర్మిట్ రూమును తలపిస్తుంది కూకట్ పల్లి యూ.పిహెచ్ సి పరిసరాలు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంటేనే భయపడతారు జనాలు ఎదో ధైర్యం చేసి వస్తే ఆసుపత్రికి ఆవరణలోని పరిస్థితులు చూసి రోగులు మరింత అసహనానికి గురవుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద ప్రజలు,ప్రైవేట్ హాస్పిటల్ పోయి లక్షలు ఖర్చు పెట్టుకొనే స్తోమత లేక ప్రభుత్వ దవాఖానకు వస్తే ఇక్కడ ఉన్న పరిసరాలు చెత్త చెదారం తాగిపడేసిన మద్యం సీసాలు,సీసాల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు,అందులో సంసారం చేస్తున్న దోమలు,దుర్వాసన ఇవన్ని రోగిని మరింత అనారోగ్యంపాలు చేస్తున్నాయి. పానం బాగాలేదు అని ప్రభుత్వ దావాఖానకు పోతే ఉన్న పానం పోయేలా ఉంది అంటున్నారు బాధితులు. ఉన్నత స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు,డాక్టర్లు బాధ్యత తీసుకొని హాస్పిటల్ పరిసరాలు శుభం ఉంచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పరిచి, మెరుగైన వైద్యం అందేలా చూడమని ప్రజలు వేడుకుంటున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వం ఆస్పత్రులు కార్పొరేట్ ఆసుపత్రులవలే ఉన్నాయని అంతకంటే మంచి వైద్యం అందుతుందని చెబుతుంటారు పాపం మంత్రికి ఏసీ గది ఏసీ కారు ఉండడం వల్ల అన్ని కార్పొరేట్ లాగే కనిపిస్తాయి వాస్తవానికి ఆకస్మిక తనిఖీలు చేసి ఇలాంటి వాటిని చూస్తే కానీ ఆరోగ్య శాఖ మంత్రికి వాస్తవనీజాలు తెలిసేలా లేవు ఇంకా ఊహ ప్రపంచంలోనే ఉన్నారేమో మన ఆరోగ్యశాఖ మంత్రి. ఎప్పుడు కార్పొరేట్ హాస్పిటల్ కు వెళ్లడం అలవాటుగా మారడంతో ప్రభుత్వ ఆసుపత్రులు కూడా అలాగే ఉంటున్నాయని భ్రమలో ఉన్నట్టున్నారు ఆరోగ్య శాఖ మంత్రి అని ప్రజలు అనుకుంటున్నారు.





# కంటోన్మెంట్‌లో కేజిఆర్ లీలలు

- వాస్తవాలను సమాధి చేసిన ఎమ్మెల్సీ - మాజీ ఉపాధ్యక్షుడు కేజీఆర్కి
- కంటోన్మెంట్ చట్టం తెలియదా.?- నిజానికి నిలువెత్తు గోరీ కట్టింది ఎవరు.?
- ఒక చోట అనుమతులు, మరో చోట పనులు, పట్టించుకోని సియన్బి అధికారులు
- రాత్రికి రాత్రే రహదారినే తవ్వేసిన మేధావులు, ఉదయం వాహనదారులకు ప్రమాదాలు
- ఉన్నతాధికారి సిఇఓ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఆయనో ఉన్నతమైన హోదాలో పనిచేశారు.ఓ దశాబ్దం పాటు బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు సేవలు అందించారు.కానీ ఆయనకే ఎంతవరకు చట్టం అవగాహన ఉందో ఆయన తీసుకున్న నిర్ణయం చూస్తే అధికారులు ఆశ్చర్యపోతారు.గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కి కనుకుల జనార్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులుగా కొనసాగి న విషయం అందరికితెలిసిందే, ఆయన కొటరిలో గత కొంత కాలంగా మౌళిక సమస్యల వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. చేసేది ఏమీ లేక ఉన్నతాధికారు లను సంప్రదించగా అర్జీ దాఖ లు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. వెంటనే యుద్ధప్రాతిపదికన కేజిఆర్ గార్డెన్స్ సిబ్బంది సియ స్టీకి మొర పెట్టుకున్నారు.కంటో న్మెంట్ బోర్డు కి పెట్టుకున్న అప్లి కేషన్ సిఇఓ దృష్టికిరావడంతో రొటీన్ లో బాగంగా మంజూరు చేశారు అధికారులు.ఇదాం త బాగుంది అసలు విషయం ఏమిటంటే బోర్డులో ఉన్న చీఫ్ ఇంజనీర్లు , సంబంధిత ఏరియా అసిస్టెంట్ ఇంజనీర్ కలిసి,కెజిఆర్ అప్లికేషన్తో స్పాట్లో పంచనామా చేశారా? టెక్నికల్ సమస్యలు ఏమైనా ఉత్పన్నం అవుతాయి లేదా అనే కోణంలో చూశారంటే సమాధానం లేదు? అదిగాక ఈపెద్దమనుషులు కెజిఆర్ గార్డెన్స్ నుంచి గన్ రాక్ చౌరస్తా వరకు రోడ్డు కటింగ్ అనుమతులు పొందారు , కానీ వారు చేసింది ఎంత పెద్ద నేరమో చూసినవారికి అర్థం అవుతుంది.అసలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు రహదారులు విషయంలోచాలా ఆచి తూచి అడుగులు వేస్తారు, అలాంటిది అర్ధరాత్రి పికెట్ కెవి సంఘటన్ నుంచి గన్ రాక్ చౌరస్తా మధ్యలో ఉన్న కెజిఆర్ గార్డెన్స్ వద్ద నలప్పై అడుగుల విస్తీర్ణంలో ఉన్న రోడ్డును నాలుగు అడుగుల లోతు తోవ్వారు,అలాగే రోడ్డు ఇటువైపు పెద్ద ఛాంబర్ ని ఏర్పాటు చేయడం, ఏ ధైర్యంతో ఈ పాపానికి ఒడి కట్టారో అర్థం కావడంలేదు.వీరి వెనుక అంతపెద్ద అదృశ్య శక్తి ఎవరున్నారు.ఉదయం కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసించే ప్రజలు ఆ దారిన పోయే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయి, వీటికి ఎవరుబాధ్యులు.మరి ముఖ్యమైన విషయం ఏమిటంటే సాధారణంగా కంటోన్మెంట్ ఇంజనీర్ అధికారులునివాస ప్రాంతాలకు “6” ఇన్చస్ డైతో సివరేజ్ లైన్ అనుమతులు మంజూరు చేస్తారు.కానీ ఇక్కడ మాత్రం కెజిఆర్ సిబ్బంది అత్యుత్సాహంతో “1”ఫీట్ డైతో లేన్ వేయడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.అసలు కెజిఆర్ అప్లికే షన్ దాఖలు చేసిన తేదీ లెటర్ నెంబర్:ఎస్బిబి/ఈబి/రోడ్డు కటింగ్ 09/03/2022.కానీ కంటోన్మెంట్ బోర్డు మాత్రం కేజిఆర్ గార్డెన్స్ నుంచి గన్ రాక్ చౌరస్తా మధ్యలో రోడ్డు కటింగ్ అనుమతులు మంజూరు చేసింది, దానికి ఫీజు రూపంలో లక్ష డెబ్బై ఐదు వేల నాలుగు వందల ఏడు రూపాయలు వసూలు చేస్తూ, రోడ్డు కటింగ్ రూపంలో మరో ఐదువేలుచెల్లిం చాలని తెలియజేస్తూ, 19/05/2023న అనుమతులు ఇచ్చారు, అలాగే క్లుప్తంగా బోర్డు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.మొదటిగా అనుమతి ఇచ్చిన వరకే రోడ్డు కటింగ్ పనులు చేయాలి, మితిమీరి ఎలాంటి పనులు చేసినా చర్యలు తీవ్రంగా ఉంటాయని, రెండవది రోడ్డు కటింగ్ చేసిన తర్వాత పుడ్చేటప్పుడు నాణ్యమైన వస్తువులను వాడాలి, మూడోది అనుమతులు పొందిన ముప్పై రోజుల్లో పూర్తి చేసుకోవాలి, పనులు నిర్వహించేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకో వాలి, ఏమైనా సమస్యలు తలెత్తుతే వేంటనే బోర్డు అధికారులకు సమాచారం అందజేయాలి, మరిన్ని నియమ నిబంధనలు తెలి యజేస్తూ అనుమతులు మంజూరు చేసింది బోర్డు, కానీసదరు అప్లికెట్ మాత్రం కంటోన్మెంట్ చట్టం 2006ను తుంగలో తొక్కి యధేచ్ఛగా పని చేసుకున్నారు.ఇప్పటికైనా కంటోన్మెంట్ సిఇఓ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహన దారులకుఎటువంటి ఆటంకులు చోటు చేసుకుంటున్నాయో చూసి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588